జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 14 సంచిక 321 విశాఖపట్నం | శుక్రవారం 06 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00

## పచ్చతోరణం-వన మహోత్సవం కార్యక్రమానికి జగన్ శ్రీకారం

### మంగళగిరి ఎయిమ్స్ ఆవరణలో మొక్కలు నాటిన సీఎం వైఎస్ జగన్






మంగళగిరి,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: జగనన్న పచ్చ తోరణం, వన మహోత్సవం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా గురువారం ప్రారంభమైంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎయిమ్స్ ఆవరణలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని సీఎం జగన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచడం చాలా అవసరమని, చెట్ల పెంపకంతో కాలుష్యం ఉండదన్నారు. చెట్లు ఉన్న చోటే వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రంలో చెట్ల పెంపకం ఒక యజ్ఞంలా జరగాలన్నారు. రాష్ట్రాన్ని పచ్చతోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు.వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్రంలో విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. జాతీయ అటవీ విధానానికి అనుగుణంగా 33 శాతం పచ్చదనాన్ని పెంపొందిస్తూ.. తద్వారా ఆకుపచ్చని ఆంధ్రావని సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఏటా వర్షా కాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అటవీశాఖ నిర్వహిస్తుంది.అన్ని జిల్లాల్లో మంత్రులు, ప్రజా ప్రతినిధులు మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు నర్సరీలు, టింబర్ మిల్లులు, సామాజిక వనాల్లో ఏటా వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి మొక్కలు నాటే కార్యక్రమాన్ని అటవీ శాఖ చేపడుతుంది. ఈ సారి వాటితో పాటు 17 వేల వైఎస్సార్ జగనన్న కాలనీల్లోనూ మొక్కలు నాటనున్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా పాఠశాలలు, ఆస్పత్రుల్లో మొక్కలు నాటించనున్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో 33.23 కోట్ల మొక్కలు నాటారు.

## శ్రీశైలం దేవస్థానంలో ఏసీబీ అధికారుల తనిఖీలు



కర్నూలు,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీశైలం దేవస్థానంలో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గతంతో జరిగిన అవకతవకలపై గురువారం రికార్డులను పరిశీలించారు. ఏసీబీ డీఎస్పీ శివన్నారాయణస్వామి ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. ఏసీబీ అధికారులు టోల్‌గేట్, దర్శన టిక్కెట్ కౌంటర్, డొనేషన్ కౌంటర్‌లలో రికార్డుల పునఃపరిశీలన చేశారు.

## పులిచింతల ప్రాజెక్ట్.. విరిగిన గేటు.. దిగువ ప్రాంతాలు అప్రమత్తం

### పులిచింతల ప్రాజెక్ట్‌ను పరిశీలించిన మంత్రి అనిల్



అమరావతి, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: పులిచింతల ప్రాజెక్ట్‌ను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పరిశీలించారు. 16వ నంబర్ గేట్ వద్ద సాంకేతిక సమస్యను ఆయన పరిశీలించారు. ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాలను అధికారులు అప్రమత్తం చేశారు. గేట్లు ఎత్తే సమయంలో హైడ్రాలిక్ గడ్డర్ విరిగిపోయిందని మంత్రి అనిల్ తెలిపారు. రాత్రి 3.30 గంటల ప్రాంతంలో 16వ నంబర్ గేట్ ఊడిపోయిందని వివరించారు. ఇప్పటికే ఇద్దరుప్రాజెక్టు ఇంజనీర్లు, నిపుణులు పరిశీలించారని, మరో రెండు ఇంజనీరింగ్ నిపుణుల బృందాల్ని పిలిపించామని తెలిపారు. 6 లక్షల క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నామని, తప్పనిసరి పరిస్థితుల్లో సముద్రంలోకి నీటి విడుదల చేస్తున్నామని మంత్రి అనిల్ తెలిపారు.

**పులిచింతల ప్రాజెక్టు వద్దకు పలువురు మంత్రులు**

మంత్రులు కొడాలి నాని, పేర్ని నాని, వెల్లంపల్లి శ్రీనివాస్‌లు పులిచింతల ప్రాజెక్ట్ వద్దకు వెళ్లారు. అధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. 16వ నెంబర్ గేటును పరిశీలించారు. రాత్రి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. " ఇది ప్రమాదవశాత్తూ జరిగిన ఘటన. వరద తాకిడికి 16వ నంబరు గేట్ కొట్టుకుపోయింది. నీటి సామర్థ్యం తగ్గిస్తేనే గేటు బిగించడం సాధ్యం. గేటును వీలైనంత త్వరగా ఏర్పాటు చేసేందుకు యత్నిస్తున్నారు" అని తెలిపారు.

**యుద్ధప్రాతిపదికన చర్యలు: సామినేని**

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ, యుద్ధప్రాతిపదికన చర్యలు ప్రారంభించామని, రైతులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని తెలిపారు.

**సాగర్ నుంచి పులిచింతలకు 1.88లక్షల క్యూసెక్కుల నీరు**

సాగర్ నుంచి పులిచింతలకు 1.88లక్షల క్యూసెక్కుల నీరు వస్తోంది. పులిచింతల నుండి ప్రాజెక్టు 16వ గేటుతో కలిపి మరో 14 గేట్లు ఎత్తడంతో ఇప్పటివరకు 3.50 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. 16వ గేట్ అమర్చేందుకు మరో 3 లక్షల క్యూసెక్కుల నీటి విడుదల చేయాలని, 5 మీటర్లకు నీటిమట్టం తగ్గిస్తేనే గేటు అమర్చడం సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు.


## ఉపాధి కల్పనలో ఏపీ ఫస్ట్: కేంద్రం

### కోవిడ్ మృతుల కుటుంబాలకు పరిహారంపై సంప్రదింపులు
### ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు కేంద్రం సమాధానం



న్యూఢిల్లీ,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ మృతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించే అంశంపై సంప్రదింపులు జరుపుతున్నట్లు కేంద్రం తెలిపింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ విపత్తుల సహాయనిధి నుంచి పరిహారం ఇచ్చే అంశం పరిశీలనలో ఉందా అని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బుధవారం రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు. కోవిడ్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే అంశంపై మార్గదర్శకాలను రూపొందించాలని ఈ ఏడాది జూన్ 30న సుప్రీంకోర్టు జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఎంఏ)ని ఆదేశించినట్లు చెప్పారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై భాగస్వాములతో సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు. గడిచిన 16 నెలల్లో వంటగ్యాస్ ధరను 13 సార్లు సవరించినట్లు కేంద్ర పెట్రోలియం, సహజవాయువులశాఖ సహాయమంత్రి రామేశ్వర్ తేలి చెప్పారు. 2020 మార్చిలో సబ్సిడీపై సరఫరా చేసే గ్యాస్ సిలిండర్ ధర రూ.805 ఉండగా ప్రస్తుతం అది రూ.834 ఉందని ఎంపీ విజయసాయిరెడ్డి ప్రశ్నకు బదులిచ్చారు. **(మిగతా 2లో..)**

## '25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను సీఎం జగన్ పరిష్కరించారు'



అమరావతి,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: 25 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ సమస్యను సీఎం జగన్ పరిష్కారించారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. " 315 మంది ఎంపీడీవోలకు 25 ఏళ్ళు ప్రమోషన్ లు లేవు. దీని వలన 18,500 మంది పంచాయతీ రాజ్ ఉద్యోగులకు ప్రమోషన్‌లు రాలేదు. ఇప్పుడు ఉద్యోగులకు న్యాయం చేయాలని సీఎం జగన్ భావించారు. ప్రమోషన్‌ల సమస్యలన్నీ పరిష్కరించాం. 255 మందికి 12 క్యాడర్‌ల వారికి ప్రమోషన్‌లే ఇచ్చాం.బయట శాఖల నుంచి ఇప్పుడు అధికారులను తీసుకుంటున్నాం. కానీ ఇప్పుడు వీళ్ళకి అవకాశం ఇచ్చే పరిస్థితి వచ్చింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో ఎవరు తీసుకోలేకపోయారు. సీఎం జగన్ ఉద్యోగులకు అన్ని విషయాల్లోనూ న్యాయం చేస్తారన్న నమ్మకం ఉద్యోగుల్లో కలిగింది. పంచాయితీరాజ్ శాఖలో ఇదొక చరిత్రగా నిలుస్తుంది. ఎంపీడీవోలందరికి ప్రమోషన్ లు వస్తాయి. గిరిజ శంకర్, కమిషనర్ ఎంపిడివోలు అభివృద్ధి లో చాలా కీలకం. **(మిగతా 2లో..)**




# స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.snehaclub.org
www.snehanews.com
www.ambedkartv.org
www.ambedkarrajaneethi.com

మిత్రులారా !

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారి 1956 మార్చ్ 18 నాటి ఆగ్రా ప్రసంగం మరియు ఎకనమిక్ విజన్ స్ఫూర్తి తో, వారి ఆశయాల సాధనకు తన వంతు బాధ్యతగా 2001 లో డాక్టర్ కటికల శివ భాగ్యారావు IRS గారు ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే తన పే బ్యాక్ టు సొసైటీ దృక్పథంతో స్నేహ క్లబ్ ను మొదలు పెట్టి రెండు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 2 లక్షల మంది బహుజనులు ఆచరణాత్మక అంబేడ్కరిజం వైపు నడిచే విధంగా ఉత్సాహపరిచారు. ఈ 20 సంవత్సరాల్లో సుమారు12 కోట్ల విరాళాలతో 17 లక్షల మందికి ప్రత్యక్షంగా విద్యాభివృద్ధికి సహాయ పడి 3 వేల మంది ఉద్యోగాలు పొందేలా కృషి చేసింది. 2001లో స్నేహ క్లబ్ తో మొదలై 2020 వరకు 16 సంస్థలు గా ఎదిగి పారదర్శకంగా దిగ్విజయంగా నడుస్తున్నాయి. బహుజనులఅభివృద్ధే అంబేడ్కరిజం. అంబేడ్కరిజాన్ని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఈ దిగువ తెలిపిన సంస్థల్లో స్వచ్ఛందంగా సభ్యులుగా గానీ సపోర్టర్స్ గా గానీ చేరడానికి ఇదే మా ఆహ్వానం.

1. స్నేహ క్లబ్: మనల్ని మనం గౌరవించుకుంటూ ఏ ఇతర కులాన్ని గానీ, మతాన్ని గానీ, వ్యక్తిని గానీ అగౌరవ పరచకుండా /కించపరచకుండా డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ గారు చెప్పిన పే బ్యాక్ టు సొసైటీ కి కృషి చేయడం.
2. స్నేహ మ్యారేజ్ బ్యూరో: మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాల మీదే ఆధారపడుతున్న ఈ సమాజంలో తక్కువ ఖర్చుతో స్నేహ సభ్యులకు మరియు ఇతరులకు వివాహ సంబంధ బాంధవ్యాలను పరిచయం చేయడం. వివాహం నిశ్చయము అయ్యాక ఆయా కుటుంబాలు హాస్టల్ విద్యార్థులకు / పేద విద్యార్థులకు పుస్తకాలు గానీ, మంచి ఆహారాన్ని అందించేలా చూడడం.
3. స్నేహ వాణి: స్నేహ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలను మరియు సభ్యులకు సంబంధించిన కవితలు, గేయాలు ప్రచురించి సాహిత్యం వైపు, సేవ వైపు ప్రోత్సహించడం కోసం ప్రారంభించిన తెలుగు మాసపత్రిక.
4. స్నేహ మ్యాక్స్: ప్రజల నుంచి అధిక వడ్డీకి అంటే 12 % నుండి 16% వరకు డిపాజిట్లు సేకరించి పేద ప్రజలకు అదే వడ్డీ రేటుతో అప్పులు ఇచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరించడం.
5. స్నేహ స్ఫూర్తి చిట్ ఫండ్స్ : సభ్యులకు ఇచ్చే లాభాలను సభ్యులకు ఇస్తూ కంపెనీకి వచ్చే లాభాలను సేవా కార్యక్రమాలకు వాడుతున్న ప్రపంచ ఏకైక సంస్థ.
6. స్నేహ టీవీ : వికేంద్రీకరణ పద్ధతిలో ప్రతి ఒక్కరినీ మీడియా అధిపతులుగా చేసి ప్రజల పక్షాన నిలుస్తున్న ఏకైక టీవీ ఛానల్.
7. ప్రజాపాలన: విలేకరులను ఆయా ప్రాంతాలలో వికేంద్రీకరణ పద్ధతిలో పత్రికాధిపతులుగా చేయాలనే సంకల్పంతో ప్రారంభించిన తెలుగు దిన పత్రిక.
8. అంబేడ్కర్ టీవీ ( మాస్టర్ కీ టీవీ ఛానల్) : ప్రపంచంలో మొట్టమొదటి సారిగ వికేంద్రీకరణ పద్ధతిలో ప్రత్యేకంగా బహుజనుల సమస్యల మీద ఏర్పాటు చేస్తూ ప్రతి బహుజనుడిని భాగస్వామిని చేస్తున్న ఏకైక మీడియా సంస్థ.
9. రైతు ఉత్పత్తి సంస్థ ( ఫార్మర్స్ ప్రోడక్ట్స్ కంపెనీ): చిన్న, సన్నకారు రైతులయిన బహుజనులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను సరసమైన ధరలకే అందించి వారి ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకే అందేలా చేయడం.
10. మెర్కాన్ ఇండియా: సభ్యులందరికి డిస్కౌంట్ ధరలకే మెడిసిన్స్, ఇతర వైద్య సేవలను వారి ఇంటివద్దకే ( డోర్ స్టెప్ ) అందించడం.
11. 9స్టార్ ప్రాడక్ట్స్: నాణ్యమైన పచ్చళ్ళు మరియు ఇతర ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే సరసమైన ధరలకే అందించబడును.
12. మై డాక్టర్ ఛాయిస్: తెలుగు రాష్ట్రాలలో గల డాక్టర్లను అందరినీ వారి వారి విభాగాల వారిగా ఆయా ప్రాంతాల వారిగా డాక్టర్స్ వివరాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
13. స్నేహ హౌసింగ్: సభ్యులందరికీ మార్కెట్ ధరకంటే తక్కువ ధరకే ఇళ్లను (హౌసెస్) , ఇళ్ల స్థలాల ( హౌసింగ్ ప్లాట్స్)ను అందించడం.
14. అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్: బహుజన సమస్యలను డిమాండ్స్ రూపంలో మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిల్లో చర్చా కార్యక్రమాలు నిర్వహించి బహుజనుల్లో అవగాహన కల్పించడం. ఈ డిమాండ్స్ ను ఒప్పుకునే వారిని సభ్యులుగా చేర్చుకుని డిమాండ్స్ సాధన కోసం ప్రభుత్వం మీద ప్రెజర్ గ్రూప్‌గా తయారు కావడం.
15. బహుజన బిజినెస్ పేజెస్ (ఎల్లో పేజెస్): బహుజన సాహిత్యం మీద రచయితలు రాసిన, ముద్రించిన పుస్తకాలు, బహుజనులు తయారు చేసిన వస్తువులు, బహుజనుల హీరోల , బహుజన డాక్టర్స్, లాయర్స్, బిల్డర్స్, ఆర్కిటెక్ట్, ఆర్టిస్ట్స్ సేవల వివరాలు, ఎన్జీవోలు, ప్రభుత్వ జీవో లు తదితర అంశాలను వెబ్ సైట్ లో పొందుపరచడం.
16. బహుజన బజార్: బహుజన సాహిత్యాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి వారి ఇంటికే చేర్చాలనే సంకల్పంతో అమెజాన్, ఫ్లిప్ కార్ట్ లాగా బహుజన సాహిత్యాన్ని ఆన్ లైన్ లో బుక్ చేసుకుంటే వారికి చేర్చడం. అదే విధంగా బహుజనులు తయారు చేసే ప్రాడక్ట్స్ ను బహుజనులు సపోర్ట్ చేసుకుంటే బహుజన వ్యాపారుల అభివృద్ధితో పాటు బహుజనుల ఐక్యత దేశాభివృద్ధి సాధించవచ్చు.

స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

www.bahujanabusinesspages.com www.bahujanabazar.in

# జాతీయ ఎస్సీ కమిషన్ నష్ట పరిహార పిటిషన్ పై సత్వరమే విచారణ చేపట్టాలి: సత్యంబాబు

విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : ఆగస్టు5 పెండింగ్ లో ఉన్న పిటిషన్ పై సత్వరమే విచారణ జరిపి నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ జాతియ యస్సి కమీషన్ కు కోరుతూ లేఖను అందచేసినట్లు సత్యం బాబు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం కలిగించిన ఆయేష మీరా హత్య కేసు లో ముద్దాయిగా నేరం మోపబడి దాదాపు పది సంవత్సరాలు రాజమండ్రి సెంట్రల్ జైలు శిక్ష అనుభవించి తేదీ 31-03-2017 న గౌరవ రాష్ట్ర ఉన్నత ధర్మాసనం తీర్పుతో నిర్దోషిగా విడుదలైన సత్యంబాబుకు గత నెల జూలై 13వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులో పేర్కొన్నట్లు కోర్టు ఖర్చుల కింద లక్ష రూపాయలు చెల్లించడం జరిగినది. హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత నాలుగు సంవత్సరాలు ఆలస్యంగానైన అమలుపరచడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.సత్యంబాబు జైలు నుంచి విడుదలయ్యాక అత్యాచారం హత్య కేసులో ఏ నేరం చేయని తనను అసలు హంతకులైన (రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులను) కాపాడడానికే తనపై నేరం మోపి అవమానపరిచి విలువైన జీవిత కాలాన్ని నాశనం చేసినందుకు గాను ? 10 కోట్ల నష్టపరిహారం చెల్లించెటట్టు ఆదేశాలు ఇవ్వాలని 2017లో జాతీయ ఎస్సీ కమిషన్ లో పిటిషన్ వేయడం జరిగినది. ఆ పిటిషన్ను విచారించిన జాతీయ ఎస్సీ కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ డి జి పి కి నోటీసులు ఇవ్వగా హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లే అవకాశం ఉందని జవాబు ఇవ్వడం జరిగినది, అప్పటి నుంచి కమిషన్ ముందు పిటిషన్ పెండింగ్ లో ఉందని తెలిపారు. నిన్నగాక మొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్టు ఖర్చులు కింద చెల్లించవలసిన లక్ష రూపాయలను చెల్లించి ఆలస్యంగానైనా కోర్టు తీర్పును అమలు చేసింది.



కావున ఆ తీర్పుపై అపిల్ కు వెళ్లే అవకాశం లేదని సత్యంబాబు తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ మాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్ ఉద్యోగ విభాగం అధ్యక్షులు చర్లపల్లి అరుణ్ కుమార్ జాతీయ ఎస్సీ కమిషన్ జాతీయ గౌరవ సభ్యులు సుభాష్ రామ్నాథ్ పార్ధి ని కలిసి నష్టపరిహారం నాకు సంబంధించిన పిటిషన్ పై సత్వరమే విచారణ జరిపించి న్యాయం చేయవలసిందిగా కోరడంతో సానుకూలంగా స్పందించిన గౌరవ సభ్యులు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సత్యం బాబు తెలిపారు.

## అమాత్య... సాధ్యం కాదు...తమ్మినేని

శ్రీకాకుళం, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గవిస్తరణ అనేక మందిలో ఆశలు రేపుతుంది. కీలక పదవుల్లో ఉండేవారు సయితం జగన్ కేబినెట్ లో చేరాలని ఉత్సాహపడుతున్నారు. ఇందులో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ఒకరుగా చెప్పుకోవాలి. కొద్దిరోజుల్లో జరగబోయే విస్తరణంలో తనకు మంత్రి పదవి రావాలని ఆశిస్తున్నారు. ఈ మేరకు తన మనసులో మాటను పార్టీ నాయకత్వం ఎదుట ఇటీవల తమ్మినేని సీతారాం బయటపెట్టినట్లు తెలుస్తోంది.సుదీర్ఘకాలం తర్వాత 2019 ఎన్నికల్లో తమ్మినేని సీతారాం శాసనసభకు ఎన్నికయ్యారు. చాలా రోజుల తర్వాత ఎన్నిక కావడం, తాను సీనియర్ కావడంతో మంత్రి పదవి తొలి విడతలోనే వస్తుందని తమ్మినేని సీతారాం ఆశ పెట్టుకున్నారు. అయితే వైఎస్ జగన్ తన వద్దకు పిలిపించుకుని మరీ స్పీకర్ పదవి చేపట్టాలని కోరారు. స్పీకర్ పదవి తమ్మినేని సీతారాం కు అసలు ఇష్టం లేదు. అయినా జగన్ వత్తిడితో బలవంతంగా పదవిని చేపట్టారు.స్పీకర్ గా తమ్మినేని సీతారాం సక్సెస్ అయ్యారనే చెప్పాలి. అయితే ఆయనకు మంత్రి పదవి చేపట్టాలని కోరిక. వచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారాం పోటీ చేసే అవకాశం లేదు. ఆయన కుమారుడు నాగ్ ను రాజకీయ అరంగేట్రం చేయించే అవకాశముంది. ఇక రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని తమ్మినేని సీతారాం నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని వైసీపీ పెద్దల దృష్టికి తమ్మినేని సీతారాం తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.మరి కొద్ది రోజుల్లో జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని తమ్మినేని సీతారాం ఇప్పటికే జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయితే జగన్ మాత్రం అంత సుముఖంగా లేరని చెబుతున్నారు. ఎన్నికల కేబినెట్ కావడంతో సీనియర్లను కాకుండా యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని జగన్ ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ్మినేని సీతారాం స్పీకర్ పదవిలోనే కొనసాగుతారా? కేబినెట్ మంత్రి అవుతారా? అన్నది చూడాల్సి ఉంది.

## కోవిడ్ సెంటర్లలో సీసీ కెమెరాలు

అనంతపురం, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో కోవిడ్ రోగులకు సత్వర వైద్య అందించడంలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం తగ్గకపోవడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర నిర్ణయం తీసుకుంది. బాధితులకు అందుతున్న సేవలను నేరుగా పర్యవేక్షించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ కోవిడ్ ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలను అమర్చనుంది. ఇప్పటికే 104 కాల్సెంటర్ ద్వారా కోవిడ్ బాధితులకు సత్వర సేవలను అందుబాటులోకి తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. సమాచారం ప్రకారం ఏపీలో తొలుత 108 ఆస్పత్రుల్లో.. ఆ తర్వాత మరో 35 ఆస్పత్రుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వైద్య శాఖ ఉన్నతాధికారులు,కలెక్టర్లకు సీసీ కెమెరా లింకులు కల్పించనున్నారు. వీరు, ఎప్పటికప్పుడు కోవిడ్ బాధితులకు చికిత్సపై నేరుగా పర్యవేక్షణ చేస్తారని, చికిత్స విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుంటారని రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.రెండు రోజుల్లో ముందుగా 108 ఆస్పత్రుల్లో 2 వేల కెమెరాలు ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం దాదాపు రూ.3 కోట్లు ఖర్చు పెడుతోంది. ఆ తర్వాత మరో 35 ఆస్పత్రుల్లో కూడా సీసీ కెమెరాలు అమరుస్తారు. బాధితుల బంధువులు సమాచార లోపంతో ఇబ్బందులు పడకుండా వీటి ద్వారా వారి యోగక్షేమాలు తెలుసుకుంటారు. తద్వారా ఎప్పటికప్పుడు చికిత్సపై వాకబు చేస్తారు.ఐసీయూ, నాన్ ఐసీయూ, జనరల్ వార్డులన్నింటిలో సీసీ కెమెరాలు. నేరుగా ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్లు పర్యవేక్షించడానికి వీలుగా వారికి సీసీ కెమెరా లింకులు. కోవిడ్ బాధితులకు సకాలంలో చికిత్స అందుతోందా మందులు ఇస్తున్నారా భోజనం పెడుతున్నారా ఆక్సిజన్, వెంటిలేటర్ పడకల సౌలభ్యం వంటివన్నీ పర్యవేక్షించే వీలు. ఎక్కడైనా రోగులు అసౌకర్యంగా ఉన్నట్టు, ఇబ్బంది పడుతున్నట్లు అనుమానమొస్తే తక్షణమే ఆ ఆస్పత్రి యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తారు.డ్యూటీలో ఉన్న వైద్యులే చికిత్సకు బాధ్యులని, రోగుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించినా, నిర్లక్ష్యంగా ప్రవర్తించినా తక్షణమే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ప్రతి ఆస్పత్రికి సంబంధించిన అధికారి మొబైల్ ఫోన్ నంబర్ను డిస్ప్లే బోర్డులో ఉంచనున్నారు. ఎవరైనా అధికారులు, వైద్యులు సకాలంలో స్పందించకపోతే 104కు కాల్ చేసి 2 నొక్కితే పూర్తి వివరాలు బాధితుడి సహాయకులు లేదా బంధువులకు అందిస్తారు.సీసీ కెమెరాలతో ఏ ఆస్పత్రిలో ఏం జరుగుతోందో నేరుగా తెలుసుకుని బాధితులకు సత్వర న్యాయం అందిస్తారు. గత కొద్దినెలలుగా ప్రభుత్వాసుపత్రుల్లో చెప్పుకునే దిక్కులేక, సకాలంలో వైద్యసహాయం అందక ప్రాణాలు హరీ మంటున్న నేపథ్యంలో ప్రభుత్వ చర్య కాస్తయనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై ప్రభావం చూపుతుందని ఆశస్తున్నారు.

## పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన రాష్ట్ర మంత్రులు కొడాలి నాని,పేర్ని నాని, వెలంపల్లి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 5: పులిచింతల ప్రాజెక్టు 16 వ నంబరు గేటు వద్ద సాంకేతిక సమస్య ఏర్పడి గేటు విరిగిపోయిన ప్రదేశాన్ని రాష్ట్ర రవాణ, సమాచార శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుతో కలిసి రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) గురువారం పరిశీలించారు . ఈ సందర్భంగా గేటు విరిగిపోయిన సంఘటనకు సంబంధించి ప్రాథమిక సమాచారాన్ని అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 16 నంబరు గేటును ప్రాంతాన్ని పేర్ని నాని వెలంపల్లితో కలసి మంత్రి కొడాలి నాని పరిశీలించారు. బుధవారం రాత్రి జరిగిన ఘటనపై వివరాలను సంబంధిత ఇంజనీర్లు వివరించారు. ఈ సందర్భంగా గేటు మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి తక్షణ చర్యలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. పులిచింత ప్రాజెక్టు గేటు విరిగిపోయిన ప్రాంతంలో తక్షణ మరమ్మత్తులు చేపట్టేందుకు తీసుకున్న చర్యలను పులిచింతల ప్రాజెక్టు ఎస్ఈ ఎ. రమేష్ బాబు మంత్రులకు వివరించారు. మరో వైపు వరద ఉధృతి తగ్గించేందుకు చర్యలు చేపట్టామన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి కొడాలి నాని ఇంజనీర్లకు సూచించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంత ప్రజలను మరింత అప్రమత్తం చేయాలన్నారు. వీరి వెంట పులిచింతల ఎస్ఇ రమేష్ బాబు, ఇఇ శ్యామ్ ప్రసాద్ డిఇఇ సుధాకర్, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కళాకు కలిసిరాని కాలం



శ్రీకాకుళం, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీలో ఇప్పటకి చాలా మంది జూనియర్లకు చంద్రబాబు దగ్గర మనసు విప్పి ఉన్నది ఉన్నట్టు చెప్పుకునే స్వేచ్ఛ అయితే లేదన్నది వాస్తవం. పార్టీ పెట్టినప్పటి నుంచి ఉన్న కొందరు సీనియర్లు చంద్రబాబుకు చెక్క భజన చేస్తూ ఓ కోటరీగా ఏర్పడ్డారు. పార్టీ అధికారంలోకి రావడానికి ముందు జరిగిన ఎన్నికలతో పాటు గత ఎన్నికల్లోనూ వీరు టిక్కెట్ల ఎంపిక నుంచి అనేక వ్యవహారాల్లో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. చంద్రబాబు సైతం వీరు చెప్పిన మాటలను గుడ్డిగా నమ్మేసి బొక్క బోర్లా పడ్డారు. ఈ లిస్టులో గోరంట్ల బుచ్చయ్య చౌదరి లాంటి వారే చాలా నయం? ఉన్నది ఉన్నట్టుగా చెప్పడంతో పాటు వాళ్లకు నచ్చని విషయాలు కుండబద్దలు కొట్టేస్తుంటారు. అయితే యనమల రామకృష్ణుడుతో మొదలు పెట్టి కళా వెంకటరావు లాంటి సీనియర్లు మాత్రం బాబుకు భజన మోగించడంలో ఆరితేరిపోయారు. చంద్రబాబు మాత్రం అప్పుడు వీళ్లకు ప్రయార్టీ ఇవ్వకుండా ఎందుకు ఉంటారు ? పార్టీకి వీరు ఎంత మైనస్ అవుతున్నా వీరినే ఎంకరేజ్ చేస్తూ వస్తుంటారు. ఇప్పుడు కళా వెంకటరావు విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గంలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీని సర్వనాశనం చేస్తున్నారన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి.మొన్న ఎన్నికల్లో ఆయన ఏపీ రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడిగా ఉండి కూడా తాను గెలవలేదు సరికదా.. మరో రెండు నియోజకవర్గాల్లో టీడీపీ ఓటమికి కారణం కావడంతో పాటు విజయనగరం ఎంపీగా అశోక్ గజపతిరాజు ఓడిపోవడానికి కూడా కారణమయ్యారన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. ఆయన ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా ఉన్నా రాజంలోనే నివాసం ఉంటూ అక్కడ పార్టీ కార్యక్రమాల్లో వేలు పెట్టేస్తుండడంతో రాజంలో పార్టీని ముందుకు నడిపించాలంటేనే మాజీ మంత్రి కొండ్రు మురళీ భయపడే పరిస్థితి వచ్చింది. ఆయనకు ఎచ్చెర్ల నియోజకవర్గం ఉన్నా అక్కడ పార్టీని నడిపించడం వదిలేసి రాజాంలోనూ తన పెత్తనమే ఉండాలని.. అంతా తాను చెప్పినట్టే చేయాలని తన వర్గాన్ని ఉసిగొలుపుతోన్న పరిస్థితి ఉందట.వాస్తవానికి కొండ్రు మురళీ వరుసగా రెండుసార్లు గెలవడంతో పాటు రాజాంలో గెలిచాకే మంత్రి అయ్యారు. మంచి సమర్థత ఉన్న వ్యక్తి. అయితే ఇప్పుడు కళా చర్యలతో గత ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో ఉండాలా ? బయటకు వెళ్లాలా ? అని కొట్టుమిట్టాడుతున్నారు. వైసీపీలో ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మంచి ఆఫర్ లేదనే ఆయన ఊగిసలాటలో ఉన్నారే తప్పా? అక్కడ నమ్మకమైన ఆఫర్ ఉంటే కొండ్రు ఈ పాటికే జెండా మార్చేసేవాడని టీడీపీ వర్గాలే చెపుతున్నాయి. సీనియర్ నేత ప్రతిభా భారతిని రాజకీయంగా అణగదొక్కింది కళానే అన్నది టీడీపీ నేతల బహిరంగ ఆరోపణ. కళా తీరు మారకపోతే ఎచ్చెర్లలో ఆయన ఎప్పటకి గెలిచే పరిస్థితి లేదు.. ఇటు రాజాంలో టీడీపీ నుంచి ఎవరు పోటీ చేసినా ఆయనే దగ్గరుండి మరీ ఓడిస్తాడన్నది పార్టీ డై హార్ట్ ఫ్యాన్స్ ఆరోపణ.ఇక విజయనగరం జిల్లా చీపురుపల్లి నుంచి కళా వెంకట్రావు తమ్ముడు కుమారుడు నాగార్జున గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆయన స్థానికంగా నివాసం ఉండట్లేదు. ఎక్కడో వైజాగ్లో ఉంటూ ఓ విజిటింగ్ ప్రొఫెసర్ మాదిరిగా అప్పుడప్పుడు ఓ చుట్టంలా మాత్రమే వస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్కడ పార్టీ బలపడే పరిస్థితి లేదు. చీపురుపల్లిలో ఇప్పటికే రెండుసార్లు టిక్కెట్ త్యాగం చేసిన నేతలు ఉన్నా వారిని పక్కన పెట్టిన చంద్రబాబు కళా మాటలు వింటూ నాగార్జుననే అక్కడ ఇన్చార్జ్గా కంటిన్యూ చేస్తున్నారు. ఆ సీటు కూడా తన ఫ్యామిలీకే ఉండాలని పంతం వేస్తోన్న కళా మొత్తంగా తనను తాను నాశనం చేసుకోవడంతో పాటు అటు విజయనగరం, ఇటు శ్రీకాకుళం జిల్లాల్లో తన వంతుగా పార్టీ నాశనానికి కారణమవుతున్నారన్న ఆరోపణలు సొంత పార్టీ నేతల నుంచే ఉన్నాయి. ఇక ఈ ప్రభావం అటు విజయనగరం పార్లమెంటు సీటుపై కూడా పడుతోంది. మరి చంద్రబాబు ఈ వాస్తవాలు ఎప్పటకి తెలుసుకుంటారో ? కళా లాంటి నేతలను ఎప్పుడు పక్కన పెడతారో ? చూడాలి

## ఉపాధి కల్పనలో ఏపీ ఫస్ట్: కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

దేశవ్యాప్తంగా 9 విమానాశ్రయాలు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ పద్ధతిలో నడుస్తున్నాయని వైఎస్సార్సీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రశ్నకు జవాబుగా కేంద్ర మంత్రి వీకే సింగ్ తెలిపారు.

**ఉపాధి కల్పనలో తొలిస్థానంలో ఏపీ**

ఉపాధిహామీ పథకంలో పనులు కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ తొలిస్థానంలో నిలిచిందని కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ సహాయమంత్రి సాధ్వి నిరంజన్జ్యోతి లోక్సభలో తెలిపారు. ఏపీలో జూలై వరకు 71.90 లక్షల మందికి పని కల్పించారని బీజేపీ సభ్యుడు చున్నీలాల్ సాహూ ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

## '25 ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యను సీఎం జగన్ పరిష్కరించారు'

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పుడు పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం అవుతుంది .. కానీ ఇప్పుడు వీళ్ళకి అవకాశం ఇచ్చే పరిస్థితి వచ్చింది. అమర్ రాజాపై మేం ఎలాంటి రాజకీయం చెయ్యలేదు. అది వెళ్లిపోవాలని మేం కోరుకోలేదు. కానీ అమర్ రాజా నిబంధనలకు లోబడి పనిచేయాలి. చిత్తూరు జిల్లాలో 4,5 వేల ఎకరాలు భూములు తీసుకున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ నివేదికలు ఆధారంగా వెళ్లాలి. వాళ్ళు హైకోర్టుకి కూడా వెళ్లారు." అని పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, గ్రామ, వార్డు సచివాలయాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు. ఇకపై గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్, పాన్కార్డు సేవలు అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు సీఎం జగన్ మానస పుత్రికలను పెద్దిరెడ్డి పేర్కొన్నారు. ప్రొబేషన్ ఎగ్జామ్లో ఎటువంటి రాజకీయాలు ఉండవని ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి తెలిపారు.

## రాష్ట్ర స్థాయి బీ.సీ. ప్రజాప్రతినిధుల సమావేశం

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:ఈ రోజు వై ఎస్ ఆర్ సి పి కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర స్థాయి బీ.సీ. ప్రజాప్రతినిధుల సమావేశం జోగి రమేష్ , శాసనసభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా సజ్జల రామకృష్ణ రెడ్డి ప్రభుత్వ సలహాదారు మరియు శ్రీ లేళ్ల అప్పిరెడ్డి,శ్రీ పోతుల సునీతమ్మ ,కుమారి స్నిగ్ధ పాల్గొన్నారు. ఈ సమావేశంలో లిగౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ లి మాట్లాడుతూ బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాస్ట్ కాదని, బ్యాక్ బోన్ కాస్ట్ అని ప్రకటించి ,ఇచ్చిన హామీ మేరకు బీసీలకు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన మనసున్న ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ , ఇప్పుడు మళ్లీ మీకు ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే మాకు తెలియజేయండి మేము అన్ని తీరుస్తానని హామీ ఇవ్వడం ఎంతో ముదావహం అని, తుదివరకు బీ.సీ. లు వైఎస్సార్సీపీ పక్షాన నిలబడి ఉంటారని,సీఎం జగన్ గారిని గుండెల్లో పెట్టుకుంటారని విచ్చేసిన ప్రజాప్రతినిధులు కరతాళ ధ్వనులు మధ్య తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్రం నలుమూలల నుండి బీసీ ప్రతినిధులు హాజరై తమ ఐక్యత చాటారు..

## కేరళ హైకోర్టు సంచలన తీర్పు

**అత్యాచారం కేసులో కేరళ కోర్టు సంచలన తీర్పు**
**మహిళలో ఏ భాగాన్ని పురుషాగంతో తాకినా రేప్ కిందే లెక్క**
**దోషికి జీవితఖైదు విధిస్తూ తీర్పు**

కేరళ, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆరు నెలల క్రితం జరిగిన ఘటనపై ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయటంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ నిందితుడు కేరళ హైకోర్టులో అప్పీల్ చేశాడు. తాను ఎలాంటి లైంగికదాడి చేయలేదని, పురుషాంగం మహిళ తొడలకు మాత్రమే తగిలిందని నిందితుడు పిటిషన్లో పేర్కొన్నాడు. లైంగిక దాడి కేసులో కరళ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. బాధితురాలి శరీరంలోని ఏ భాగానికి పురుషాంగాన్ని తాకించినా అది లైంగిక దాడి కిందే వస్తుందని స్పష్టం చేసింది. అంగప్రవేశం జరక్కపోయినా అత్యాచారంగానే పరిగణించాల్సి ఉంటుందని బుధవారం సంచలన తీర్పునిచ్చింది.నిందితుడు తన పురుషాంగాన్ని బాధితురాలి తొడలపై రుద్దడం ద్వారా సంతృప్తి పొందినా అత్యాచారమేనని జస్టిస్ కె.వినోద్ చంద్రన్, జియాద్ రహ్మాన్లతో కూడి ధర్మాసనం పేర్కొంది. 11 ఏళ్ల బాలికపై అత్యాచారం కసులో అంగప్రవేశం జరగనందున దాన్ని అత్యాచారంగా పరిగణించరాదని కోరుతూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసు విచారణ సందర్భంగా స్పందించిన న్యాయస్థానం.. స్త్రీ శరీరంలోని ఏ అవయవంలోకైనా చొచ్చుకుపోడానికి చేసే ఎలాంటి ప్రయత్నాన్నైనా అత్యాచారంగానే పరిగణించాల్సి వస్తుందని స్పష్టం చేసింది.నిందితుడి తరుపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సెక్షన్ 375 ప్రకారం కేసులు నమోదు చేశారని, అంగప్రవేశం జరిగితేనే ఇలాంటి కేసులు పెట్టాలని అన్నారు. భారత శిక్షాస్మృతిలో అత్యాచారానికి ప్రత్యేక నిర్వచనం ఉందని ఆయన చేసిన వ్యాఖ్యలను హైకోర్టు తోసిపుచ్చింది. జననాంగం, మూత్రనాళం, నోరు వంటి వాటినే కాకుండా ఇతర భాగాలపై కూడా పురుషాంగంతో ఎలాంటి దాడి చేసినా అది లైంగిక దాడిగానే పరిగణించాలని సెక్షన్ 375(సి) చదివితే తెలుస్తుందని న్యాయవాదికి చురకలు అంటించింది. ఈ విషయంలో న్యాయస్థానాలకు విచక్షణాధికారాలు ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఆరు నెలల క్రితం జరిగిన ఘటనపై ఇప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేయటంపై అభ్యంతరం వ్యక్తంచేస్తూ నిందితుడు కేరళ హైకోర్టులో అప్పీల్ చేశాడు. తాను ఎలాంటి లైంగికదాడి చేయలేదని, పురుషాంగం మహిళ తొడలకు మాత్రమే తగిలిందని నిందితుడు పిటిషన్లో పేర్కొన్నాడు. దీనిపై స్పందించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నిందితుడు బాధితురాలికి అనేకసార్లు పోర్న్ వీడియోలు చూపించి అసభ్యంగా ప్రవర్తించేవాడని, ఆమె జననేంద్రియాలను తాకడానికి ప్రయత్నించేవాడని కోర్టుకు తెలిపారు. ఈ విషయం ఇంట్లో చెబితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించేవాడని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన ఉన్నత న్యాయస్థానం.. ఆ వ్యక్తి బాధితురాలిపై లైంగికదాడికి పాల్పడినట్లుగా తాము నిర్ధారిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఐపీసీ సెక్షన్ 376 (1),సెక్షన్ 375 (సి) ప్రకారం.. అప్పీలుదారు చేసినవి లైంగిక చర్యలుగా నిర్ధారించబడ్డాయని పేర్కొంది. సెక్షన్లు 354 (అత్యాచారం), సెక్షన్ 354 ఎ (1) (%ఱ%) కింద అతడిని దోషిగా నిర్ధారిస్తూ దిగువ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. నిందితుడికి కింది కోర్టు విధించిన జీవిత ఖైదును యథాతథంగా అమలు చేయాలని ఆదేశిస్తూ తీర్పునిచ్చింది.

# విజయవాడను సుందర నగరంగా తీర్చిదిద్దుకుందాం: మంత్రి బొత్స సత్యనారాయణ

**పచ్చదనం పెంపునకు ప్రతిన బూనుదాం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

**వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కండ్రిక లో మొక్కలు నాటిన మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ గారు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు**



విజయవాడ, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటాలని ఏపీ పురపాలక శాఖ మాత్యులు శ్రీ బొత్స సత్యనారాయణ అన్నారు. జగనన్న పచ్చ తోరణం, వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా లెనిన్ సెంటర్ ఐలాండ్ పార్క్ ను మంత్రివర్యులు శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు , స్థానిక ఎమ్మెల్యే శ్రీ మల్లాది విష్ణు తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం కండ్రిక బర్మా కాలనీ పార్కులో మొక్కలను నాటారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమానికి నగర ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందన ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఒక్క పిలుపుతో ప్రజలు ముందుకొచ్చి వేలాది మొక్కలను నాటడం అభినందనీయమన్నారు. మొక్కలను నాటి వదిలేయడమే కాకుండా వాటిని పరిరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు సూచించారు. మొక్కల సంరక్షణకు ట్రీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలని.. దీని ద్వారా 95 శాతానికి పైగా మొక్కలను కాపాడుకోవచ్చన్నారు. చెట్ల పెంపకంతో కాలుష్యం తగ్గుతుందని, ప్రకృతి వైపరీత్యాలను సైతం నివారించవచ్చని వెల్లడించారు. తద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడి, జీవ వైవిధ్యాన్ని పెంపొందించవచ్చ న్నారు. కనుక ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను దత్తత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రకాల రహదారులు, విద్యాసంస్థలు, పారిశ్రామిక సంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో విరివిగా మొక్కలు నాటాలన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సైతం పర్యావరణ పరిరక్షణలో ప్రజలను భాగస్వాములను చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. రానున్న రోజుల్లో విజయవాడ నగరాన్ని ఒక సుందర నగరంగా తీర్చిదిద్దు కుందామని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ అన్నారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ భవిష్యత్ తరాలు భూమిపై మనుగడ సాధించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరముందన్నారు. పట్టణాలన్నీ కాంక్రీట్ జంగిల్స్ గా మారుతున్న ప్రస్తుత తరుణంలో మొక్కల పెంపకాన్ని ఒక మహా యజ్ఞంలా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత సమాజ నిర్మాణ కోసం ఏటా వర్షా కాలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అటవీశాఖ నిర్వహిస్తుందని వెల్లడించారు. జగనన్న పచ్చతోరణం పేరిట రాష్ట్రంలో కొన్ని లక్షల మొక్కలు నాటుతుండగా.. నగరంలో ఇప్పటివరకు 15వేల మొక్కలను నాటినట్లు పేర్కొన్నారు. ఈ వర్షాకాలంలో ప్రతి డివిజన్ లోనూ కనీసం వెయ్యి మొక్కలు నాటే విధంగా కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. పెరుగుతున్న కాలుష్యం, కరోనా లాంటి మహమ్మారి నుంచి బయటపడాలంటే.. మొక్కలను పెంచడమే మార్గమన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ పై యుద్ధం ప్రకటిస్తూ వాటి వాడకాన్ని చాలావరకు తగ్గించడం జరిగిందన్నారు. కొత్తగా నిర్మాణాలు చేపడుతున్న 17వేల లేఅవుట్ లలోనూ తప్పనిసరిగా మొక్కలు పెంచాలనే నిబంధనను రాష్ట్ర ప్రభుత్వం విధించడం జరిగిందన్నారు. ఈ తరుణంలో ప్రతిఒక్కరూ పచ్చదనం పెంపునకు ప్రతిన బూనాల్సిన ఆవశ్యకత ఉందని మల్లాది విష్ణు గారు అన్నారు. విజయవాడ నగర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామన్న మంత్రి బొత్స సత్యనారాయణ గారికి ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీమతి కరీమున్నీసా, నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్లు శ్రీమతి బెల్లందుర్గ, శ్రీమతి అవుతు శ్రీశైలజ, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్, సిఈ ఎం.ప్రభారరావు, ఎస్ఈ వై.వి కోటేశ్వరరావు, ఈఈ శ్రీనివాన్, ఉద్యానవన శాఖ అధికారి జె. జ్యోతి, వీఎంసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## నేతిమిఠాయిలు పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్వీటు దుకాణాలు

**మత్తు నిద్రలోఫుడ్ తనికిఅధికారులు**
**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

నందిగామఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: నందిగామ పట్టణం లో ఇటీవల మిఠాయి కొట్లు విరివిగా పెట్టారు.ప్రజలుదేనికి ఖర్చు పెట్టకపోయినా తినే వస్తువు కాబట్టి పిల్ల లు కోసం తప్పనిసరిగా కొనాల్సి వస్తుండటంతో దీని ని అలుసుగా తీసుకొని మిఠాయి వ్యాపారస్తులు ప్ర జల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.వీరువాడే నూనె ఎంత స్వచ్ఛమైనది.కారంనుంచి పసుపు ఇతరవస్తువులు ఎంత శ్రేయస్కరం.వీటిలో వాడే కుత్రిమ రంగులు మనిషి ప్రాణాలకు ఎంతముప్పు.అమాయక ప్రజలు వీటిని తిని ఎన్నిరోగాలబారినపడుతున్నారు.ఈ షాపులలో వాడే పదార్థాలు అధికారులుతనిఖీచే స్తున్నారా?నిర్దిష్ట ప్రమాణాలతో తయారుచేస్తున్నారా అంటే దానికి సమాధానం దొరకదు.ప్రస్తుత రోజులలో ప్రజలు కరోనా లాంటి కొత్తరోగాలతో సతమతమవు తుంటే అదిచాలదని ఇలాంటి నాసిరకం నూనెలతో తయారు చేసిన ఆహార పదార్థాలు తిని ముఖ్యంగా పిల్లలు రోగాలభారినపడే అవకాశాలు మెండుగా ఉ న్నాయి.కావున ఇలాంటి స్వీట్లు తయారు చేసి జేబు లు నింపుకొని ప్రజాల ప్రాణాలతో చెలగాట మాడే వా రిపై అధికారుల పర్యవేక్షణ కొరవడిందనే చెప్పు కోవా లి.కావున అధికారులు ఇలాంటి వాటిపై చర్యలు తీ సుకొని ప్రజల ప్రాణాలు కాపాడవలసినదిగా కోరుకుం టున్నారు.


## మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హౌస్ అరెస్ట్



నందిగామఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: బెయిల్ పై విడుదల అవుతున్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రా వుని రాజమండ్రి వద్ద కలవడానికి వెళ్తున్న మాజీ శా సనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్యని ఆమె ని వాసం వద్ద పోలీస్ లు అడ్డుకొని గృహనిర్బంధం చేశా రు. అనంతరం సౌమ్య మాట్లాడుతూఅధికార పక్షాని కి ఒక రూలు ప్రతిపక్షానికి ఒక రూలాఅన్నారు.గురు వారం నందిగామ నుంచి అధికార పార్టీ నాయకుడి ప్ర మాణస్వీకారం కి 80 కి పైగా వాహనాలువిజయవాడ తరలి వెళ్తున్నాయి వాళ్లకు కోవిడ్ రూల్స్ ఉ ండవా?నిప్రశ్నించారు.అధికారాన్ని ఉపయోగించి అక్రమంగా, అన్యాయంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పై కేసులను పెట్టారన్నారు.బెయిల్ మంజూరు అయ్యి విడుదల అవుతున్న ఉమా కి తెలుగు దేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆయనకు స్వాగతం పలక డానికి నందిగామ, మైలవరం నియోజకవర్గలా నుంచి గొల్లపూడి అయన నివాసమునకు చేరుకోవాలని వె ళ్తుంటే ఎక్కడిక్కడ మా నాయకులను గృహనిర్బం ధాలు చేయడం. కోవిడ్ రూల్స్ అతిక్రమణ ఏంటి ఇ ది! ఇదెక్కడి ప్రజాస్వామ్యం.?నందిగామ, మైలవరం నియోజకవర్గాల నుంచి రాజమండ్రి వెళ్లకుండా ఎక్క డిక్కడ మా నాయకులను హౌస్ అరెస్ట్ లు చేసారని వాపోయారురాజమండ్రి వెళ్ళడానికి లా అండ్ ఆర్డర్ సమస్య వస్తే, వైసీపీ నాయకులకు ప్రజాప్రతినిధులకు లా అండ్ ఆర్డర్ సమస్య ఉండదా?పోలీస్ శాఖ వారు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారు. పక్షపాత ధోర ణిలో మమ్మల్ని అడ్డుకుంటున్నారు దీనిని మేము పూ ర్తిగా ఖండిస్తున్నామన్నారు.పోలీస్ యంత్రాగం అధికా ర పార్టీకి బానిసలుగా పని చేస్తున్నారు మీకంటూ ఒక రాజ్యాంగం ఉంది దానిని విస్మరించకండి.రూల్స్ అనే వి అందరికి వర్తిస్తాయి.మీకు ధైర్యం ఉంటే మీరు ని జంగా నిజాయితీ పరులు అయితే వారిని కూడా ఆ పండి మేము ప్రభుత్వానికి సూచిస్తున్నామన్నారు

## అసత్య ఆరోపణలు తగదు

పొన్నూరు, ఆగస్టు5 ప్రజా పాలన ప్రతినిధి: ఓ ఆస్తి విషయమై పట్టణానికి చెందిన తోట రాంబాబు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని వైసిపి సీనియర్ మైనారిటీ నేత షేక్ అబ్దుల్ నాజర్ అన్నారు. గణేష్ భవన్ భావన గ్రౌండ్ ఫ్లోర్ ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులను తప్పుదోవ పట్టించడమే కాక, అబద్ధపు ప్రచారాలు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో ఖండించారు. లైన్స్ క్లబ్ ఉపాధ్యక్ష పదవిలో ఉన్న తన గౌరవం హోదా భంగపరిచే మాట్లాడటంపై సివిల్, క్రిమినల్ చర్యలు చేపడతాం అని అన్నారు. వాస్తవానికి గణేష్ భవన్ గ్రౌండ్ ఫ్లోర్ అద్దె దారుడిగా ఉన్నానని, మార్పుచేర్పులు మాత్రమే చేసుకుంటున్న ట్లు పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో ఇచ్చిన వాయిస్ రికార్డింగ్ లో ఎటువంటి వాస్తవం లేదని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వంలో పైకి పెట్టిన కేసులన్నీ రాజకీయ కోణంలోవని, రౌడీషీట్లు ప్రస్తుతం పొట్టి వేయబడ్డాయని చెప్పారు.



## దెందులూరు నియోజకవర్గంలో జగనన్న పచ్చతోరణం




ఏలూరు ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నియోజకవర్గం కొవ్వలి గ్రామం లోని జగనన్న పచ్చతోరణం వనమహోత్సవ కార్యక్రమాన్ని కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా యస్పీ రాహుల్ దేవ్ శర్మ, ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడం లో కృషి చేయాలని ఇంటి నిర్మాణాలు జరిగే సమయంలో ఒక మొక్కను నాటే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏలూరు పార్లమెంట్ వైసిపి అధ్యక్షుడు పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ సకాలంలో సమృద్ధిగా వర్షాలు పడాలంటే అడవులు ఎక్కువగా ఉండాలన్నారు. ప్రస్తుతం 15 శాతం అడవులు ఉన్నాయని వాటిని 33 శాతం వరకు పెంచా బాధ్యత మనదని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ వాతావరణంలోని పెనుమార్పులు ఏర్పడటం వల్ల అడవులు లేక సకాలంలో వర్షాలు పడటం లేదని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్న పచ్చతోరణం కార్యక్రమాన్ని మరియు వారి యొక్క ఆశయాలను ప్రజలంతా ఒకటై ముందుకు తీసుకు వెళ్లాలన్నారు. ఒకప్పుడు పశ్చిమ గోదావరి అంటే పచ్చని వాతావరణమని ఇప్పుడు ఆ వాతావరణం లేదని జిల్లాలోని పచ్చని వాతావరణం గా తీర్చిదిద్దే బాధ్యత మనందరి అని అన్నారు. ప్రతి నియోజకవర్గంలోని దాదాపు 21 లక్షల మొక్కలను అందిస్తామని,దెందులూరు నియోజకవర్గం లోని కనీసం లక్ష మొక్కలు పైచిలుక ప్రతి గ్రామంలో నటించే బాధ్యత నాది అని అన్నారు. నూతనంగా నిర్మించుకున్న జగనన్న కాలనీలలో ప్రతి ఇంటికి ఒక మొక్క చొప్పున నాటించి జగనన్న కాలనీని పచ్చదనం గా ఉంచే విధంగా కృషి చేస్తానని అన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఈ కార్యక్రమం ద్వారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ హిమాన్సు శుక్ల, జిల్లా అటవీశాఖ అధికారి యశోద భాయ్, ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ, ఈడా ఛైర్మన్ మధ్యాహ్నాపు ఈశ్వరీ బలరాం, ఏలూరు స్మార్ట్ సిటీ ఛైర్మన్ బొద్దాని అఖిల, కొవ్వలి సర్పంచ్ ఇంటేటి మదులత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 06, ఆగష్టు 2021

# ఉద్యమ బాటే మార్గం..

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం మరో ఘట్టానికి చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున కార్మికులు 2, 3 తేదీలలో రెండు రోజుల ధర్నా పట్టుదలగా నిర్వహించారు. వర్షానికి కూడా వెరువక ధర్నాలో పాల్గొన్న వారందరి కృషిని రాష్ట్రాభివృద్ధి కోరుకునే వారంతా హర్షిస్తున్నారు. శ్రమకోర్చి 2000 కిమీ దూరం ప్రయాణించిన ఈ కార్మికుల పట్ల మోడీ ప్రభుత్వం ప్రవర్తించిన తీరు అత్యంత ఆక్షేపణీయం. రైళ్లలో దిగిన వారిని పోలీసులు అడ్డగించడం, లాడ్జిలలో రూములు కేటాయించనివ్వకపోవడం, రిజర్వ్ చేసుకున్న రూములను కూడా రద్దు చేసేటట్లు హొటల్ యాజమాన్యాలపై పోలీసులు వత్తిడి తేవడం వంటివన్నీ ఈ ఉద్యమాన్ని అణచివేయాలనే దుర్బుద్ధితో మోడీ ప్రభుత్వం చేసినవేనని స్పష్టమవుతోంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలు లేకుండా ఢిల్లీ పోలీసులు ఇటువంటి నిర్బంధ చర్యలకు పాల్పడతారని అనుకోలేం. అదే సందర్భంలో అన్ని అవాంతరాలను అధిగమించి తమ తీవ్ర నిరసనకు వ్యక్తం చేయడానికి కారణం కార్మికుల పట్టుదలే. ఇప్పుడిక్కడ ఒక ప్రశ్న ఉదయిస్తుంది. అదేమిటంటే అంతిమంగా మోడీ నిరంకుశత్వం, కార్మికుల పట్టుదలలో ఏది విజయం సాధిస్తుందని. దీనికి సరైన సమాధానం రావాలంటే ఇక్కడ ఇంకో ప్రశ్న కూడా వేసుకోవాలి. పార్లమెంటులో మెజారిటీతో తాను అనుకున్న అన్ని పనులను చేసి తీరగలమని భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మికులు శాంతియుతంగా నిరసన తెలపడానికి రాజధానికి వస్తే, ఒక ప్రజాస్వామ్య ప్రభుత్వంగా వారికి సౌకర్యాలు కల్పించవలసింది పోయి, నిర్బంధానికి ఎందుకు పాల్పడిందన్నది. అయినా పట్టు సడలకుండా కార్మికులు తాము అనుకున్న ధర్నాను ఎలా జయప్రదం చేశారన్నది. ఇక్కడే అసలు రహస్యమంతా ఉంది. తన అమ్మకాల విధానమంతా సరైనదేనని ప్రజలు భావిస్తున్నారనే అభిప్రాయం ప్రభుత్వానికి వుండి వుంటే, ఇటువంటి నిర్బంధానికి పాల్పడి ఉండేది కాదు. ఎందుకంటే, అప్పుడు ప్రజలు కార్మికులనే దోషులుగా చూసేవారు. కానీ ప్రభుత్వానికి కూడా ఒక విషయం తెలుసు. ఈ కార్మికులను స్వేచ్ఛగా వదిలేస్తే, పోరాటం తీవ్రమై, తన కార్పొరేట్ అనుకూల బండారం ప్రజల ముందు బహిర్గత మవుతుందని. అందువల్ల ఈ నిర్బంధం ప్రభుత్వ బలహీనత నుంచి వచ్చిందే కానీ, బలం నుండి మాత్రం కాదు. అదే సమయంలో కార్మికులు కూడా పిరికితనంతో పారిపోవడం కాకుండా పట్టుదలతో ధర్నాలో పాల్గొనడం వారి సంకల్పం నుండి వచ్చినదే కానీ ఎవరో రెచ్చగొడితే వచ్చినది కానే కాదు. ఇక్కడ ప్రభుత్వ బలహీనత, కార్మికుల సంకల్పం ఏకకాలంలో దర్శనమిస్తున్నాయి. కార్మికులు ముందే ప్రకటించి ఉద్యమానికి సన్నద్ధమయితే, ప్రభుత్వం మాత్రం పోలీసులతో చిల్లర చిట్కాలకు పాల్పడింది. ఢిల్లీ ధర్నాలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

రాష్ట్రంలోని అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీల పార్లమెంటు సభ్యులు ఉద్యమానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిపిఎం, సిపిఐ, ఎల్‌జెపి, రైతు సంఘాలు, ఐద్వా, వివిధ కార్మిక సంఘాలు సంఘీభావం తెలపడమే కాక, పార్లమెంటు లోపల, బయట కూడా కలసి పోరాడతామని ప్రకటించాయి. ఢిల్లీ ధర్నాకు సంఘీభావంగా విశాఖ నగరంలో అపూర్వమైన మరో ధర్నా జరిగింది. ఇప్పటికే నగర కార్పొరేషన్ ఈ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ దీనిపై ఏకగ్రీవ తీర్మానం చేసింది. తీర్మానంతోనే సరిపెట్టకుండా రెండవ తేదీన నగర మేయరు నాయకత్వంలో కార్పొరేటర్లందరూ జివిఎంసి కార్యాలయం వద్ద ధర్నా చేయాలని ఫ్లోర్ లీడర్ల సమావేశంలో నిర్ణయం చేశారు. దీనికి అనుగుణంగానే వైసిపి, సిపిఐ, సిపిఎం కార్పొరేటర్లు ధర్నాకు హాజరై పూర్తి సమయమంతా పాల్గొన్నారు. కానీ విచిత్రంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు దీనికి గైర్‌హాజరయ్యారు. కారణమడిగితే తమ నాయకుని ఆదేశమని తెలిపారు. కారణం ఏమయినా ఇది దురదృష్టకరం. ఇటీవలి మునిసిపల్ ఎన్నికలలో రాష్ట్రమంతా ఫ్యాన్ గాలి వీచినా విశాఖ నగరంలో మాత్రం మొత్తం 98 మందికి గాను 30 మంది తెలుగు దేశం కార్పొరేటర్లు గెలిచారు. ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతం నుండి వీరు ఎక్కువగా గెలిచారు. మొత్తం 20 లక్షల మందికి పైగా నగర ప్రజల ఐక్యతను చాటి, ఉద్యమానికి ఊపునిచ్చే ఈ కార్యక్రమానికి దూరంగా ఉండడం ప్రజాభీష్టానికి అనుగుణం కాదు. రాజకీయంగా పైచేయి సాధించాలనుకున్నా, ఇతరుల కంటే బాగా చేయాలి కానీ, ఇలా ఉమ్మడి ఉద్యమాన్ని బలహీన పరచడం సరికాదు. జనసేన పార్టీ కూడా దూరంగా ఉండడంతో…'జనసేనాని జనంతోనా/ మోడీ తోనా? ప్రజల పక్షమా/ కార్పొరేట్ల పక్షమా?' అనే ప్రశ్న ప్రజలలో కలుగుతోంది. పరీక్షా సమయాలలోనే ఎవరిదైనా అసలు స్వభావం బయట పడుతుందంటారు. ప్రజలు కూడా ఇలాంటి సమయాలలోనే అందరిని గమనిస్తుంటారు. మాటలకు, చేతలకు ఉండే వ్యత్యాసం కూడా ఇలాంటప్పుడే బహిర్గతమయ్యేది.

ఢిల్లీ వెళ్ళే దారిలో అనేక రైల్వే స్టేషన్లలో తెలంగాణ కార్మికులు స్టీల్ కార్మికులకు సంఘీబావం తెలిపారు. తెలుగు ప్రజలు పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్ ను అమ్మితే సహించేది లేదనే నినాదాలతో రైల్వే స్టేషన్లన్నీ మార్మోగిపోయాయి. వీరికి ప్రయాణ సమయంలో కావలసిన అన్ని ఆహార పదార్థాలను వారే స్వయంగా వండి సరఫరా చేశారు. ఈ అపూర్వ ఆదరణ పోరాడుతున్న కార్మికులకు నూతన ఉత్తేజాన్నిచ్చింది. కార్మికులు, తెలుగు ప్రజలు ఇంతగా వ్యతిరేకిస్తున్నా, ఈ నిర్ణయంపై వెనక్కు తగ్గేది లేదని, అప్పుడే అమ్మకానికి ఏర్పాట్లన్నీ చేసేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ధర్నా రోజే పార్లమెంటులో నిస్సిగ్గుగా ప్రకటించింది. ఒక పక్క ఆత్మ నిర్భర్ నినాదమిస్తూ, మరోవక్క దేశ స్వావలంబనకు విశేషంగా దోహదపడుతున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మి దేశ, విదేశీ కార్పొరేట్ల పరం చేయడం ఏ రకమైన దేశభక్తో వారికే తెలియాలి. ప్రభుత్వం మొండిగా ఉంది కదా, మనం ఏం చేసినా ఇంకేం లాభం అని ఎవరికైనా సందేహం రావచ్చు. కార్పొరేట్లకు దాసోహమై, దేశ సంపదను వారికి దోచి పెడుతూ, తామేదో ఘనకార్యం చేసేస్తున్నట్లు పోజులు పెడుతున్న మోడీ అండ్ కో నుండి అంత వేగంగా మార్పు వస్తుందని భావిస్తే అది మన అమాయకత్వమే. దీనికి సమాధానం ఇంకా పట్టుదలతో, ప్రజల మద్దతు కూడగట్టి ఉద్యమించడమే. ఇంతకంటే మొండిగా ఉన్న ప్రభుత్వాన్నే మెడలు వంచి సాధించుకున్న ప్లాంటిది. వీరిని ఎదుర్కోవడానికీ అదే మార్గం. అప్పటి మహోద్యమంతో పోలిస్తే ఇప్పుడే అసలు కథ ప్రారంభమయింది. తాడో పేడో తేల్చుకోవాల్సిందే. పోరాడేవారే చరిత్రలో హీరోలవుతారు. ద్రోహం చేసిన వారు, దేశాన్ని అమ్మేసేవారు ఎప్పుడూ ద్రోహులు గానే మిగులుతారు. కార్మికులు మాత్రం దేశ ప్రయోజనాల కోసం, ఎలాగైనా ప్లాంటును కాపాడుకుంటామనే కృత నిశ్చయంతో పోరాడడానికి సన్నద్ధంగా ఉన్నారు. వీరికి అండగా ఉండడం, రోడ్లపైకొచ్చి పోరాడడం రాష్ట్ర రాజకీయ పార్టీల విధి. అనేక పోరాట రూపాలను ఇంకా రూపొం దించుకోవలసి ఉంది. దేశ సంపదన ు కాపాడుకుంటామనే సంపూర్ణ విశ్వాసంతో ముందుకు సాగడమే ఏకైక మార్గం.

# తెలుగులో బీటెక్ చేసి ఎక్కడ పకోడీలు అమ్ముకోవాలి?

జాతీయ విద్యా విధానం 2020 అమల్లోకి వచ్చి ఇటీవల ఏడాది పూర్తయింది. ఈ విధానంలో భాగంగా ప్రధాని ప్రారంభించిన విద్యా కార్యక్రమాల్లో భాషకు సంబంధిన రెండు విషయాలు విస్తుగొలుపుతున్నాయి. జులై 29న ప్రధాని తన ప్రసంగంలో 'జాతిపిత దూరదృష్టితో చేసిన ఆలోచనను నెరవేర్చేందుకే మాతృభాషలో విద్యాబోధన అంశాన్ని నూతన విద్యా విధానంలో చేర్చాం' అన్నారు. ఇప్పటిదాకా విద్యా బోధన మాతృభాషలో లేదని ప్రధానమంత్రి అభిప్రాయమా? ప్రభుత్వ పాఠశాలల్లో మాతృభాషలోనే బోధన జరుగుతుందనే విషయం ఆయనకు తెలియదా? లేక ఇంగ్లీష్ మీడియం మాత్రమే ఉండే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల గురించి చెప్పినట్లు అనుకోవాలా? ఒకవేళ అదే అనుకున్నా ప్రైవేటు స్కూళ్ళు ఈ విధానాన్ని ఖాతరు చేయవనే విషయం అందరికీ తెలిసిందే. 'మాతృభాషలో విద్యా బోధన వల్ల దేశంలోని పేద, మధ్యతరగతి, గ్రామీణ, దళిత, ఆదివాసీ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది' అని ప్రధాని అనడం మరీ వింతగా వుంది. ఇప్పుడు మాతృభాష మాధ్యమం గల పాఠశాలల్లో పిల్లల్ని చదివిస్తూ నష్టపోతున్నామని బాధపడుతున్నది ఈ వర్గాల ప్రజలే. సంపన్నులు, అగ్రకులాలు, పట్టణాల్లోని విద్యార్థులు దర్జాగా ప్రైవేటు ఇంగ్లీషు మీడియమ్ స్కూళ్లలో చదువుతున్నారు. ఈనాటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఇంగ్లీషులో నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగాలు వస్తున్నాయనే విషయమూ తెలిసిందే. అందుకు విరుద్ధంగా యువత భవిష్యత్తు కోసమే ప్రాంతీయ భాషల్లో విద్యా బోధన చేయబోతున్నట్లు చెప్పడం అసంబద్ధంగా ఉన్నది. ఒకపక్క ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, సంపన్నులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిల్లలు అందరూ ఇంగ్లీషు మీడియంలోనే చదువుతుండగా బడుగు బలహీన వర్గాల ఉద్ధరణకే మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పడం సమంజసంగా లేదు. ఇక, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిపెడుతున్న అనవసర పథకాల్లో ప్రాంతీయ భాషల్లో సాంకేతిక విద్య ఒకటి. ఎనిమిది రాష్ట్రాల్లోని 14 ఇంజనీరింగ్ కళాశాలలు హిందీ, తమిళం, తెలుగు, మరాఠీ, బంగ్లా మాధ్యమాల్లో బోధనను ప్రారంభించడం తనకెంతో ఆనందం కలిగించినట్లు మోడీ మురిసిపోవడం ఎవరికీ నచ్చలేదు. ఆ ప్రకటన చేసిన జూలై 29 సాయంత్రం నాటికి ట్విట్టర్?లో వచ్చిన లైకులు 709, రీట్వీటులు 298 మాత్రమే. ఇంజనీరింగ్ విద్య ప్రాంతీయ భాషల్లో కావాలని ఎవరు అడిగారు? ఆ కాలేజీల్లో పని చేసే ఫ్యాకల్టీ కూడా ప్రధాని ప్రకటనను స్వాగతించలేదు. ఈ చర్యతో దేశ విద్యారంగంలో కొంత ప్రాచుర్యంలో వున్న ఇంజనీరింగ్ విద్య కూడా దెబ్బతినే పరిస్థితి కనపడుతోంది. బీటెక్ చేసిన వారిలో కూడా ఉద్యోగాలు పొందేవారి సంఖ్య ఏయేటికాయేడు తగ్గిపోతోంది. భారతదేశంలో ప్రతి ఏటా 15లక్షల మంది ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేస్తున్నా వారిలో 20శాతం మంది మాత్రమే ఇంజనీరు ఉద్యోగాలకు అర్హత సాధించగలుగుతున్నారని 'ఎంప్లాయబిలిటీ సర్వే 2019' పేర్కొన్నది. ఉదారవాద సంస్కరణలతో అవసరానికి మించి ఇంజనీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, నాణ్యమైన టీచింగ్ ఫ్యాకల్టీ లేకపోవడం, కరిక్యులం అప్డేట్ కాకపోవడంతో పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ పరిజ్ఞానం, కమ్యూనికేటివ్ స్కిల్స్ లేకపోవడాన్ని ఈ సర్వే ముఖ్యమైన లోపాలుగా గుర్తించింది. కార్పోరేట్ సంస్థల్లోను, మల్టీ నేషనల్ కంపెనీల్లోను, విదేశాల్లోను ఉద్యోగాలకు అవసరమైన ఐటీ, కంప్యూటర్ సబ్జెక్టుల్లో బీటెక్ చేసిన వారికి కూడా ఇంగ్లీష్ మీద పట్టులేకపోవడం పెద్ద లోపంగా ఉంది. సాంకేతిక విద్యలో కొత్తగా ప్రవేశిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మున్నగువాటికి ఇంగ్లీష్ పరిజ్ఞానం అనివార్యం. ఈ నేపథ్యంలో తెలుగు, తమిళం తదితర ప్రాంతీయ భాషల్లో బీటెక్ కోర్సులు చదివిన యువకులు ఏమి చేయాలి? ఎక్కడ పకోడీలు అమ్ముకుని బతకాలి? తమిళనాడులో పదేళ్ల క్రితం నుండే తమిళ మీడియంలో ఇంజనీరింగ్ విద్య అమల్లో వుంది. కానీ రెండు శాతం మంది కూడా ఆ కోర్సు తీసుకోవడం లేదు. మాతృభాషలో ఇంజనీరింగ్ చదివితే ఉద్యోగాలు రావనే విషయం తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలుసు. ఆ విషయం కేంద్రప్రభుత్వానికి తెలియదా? ప్రాంతీయ భాషల్లో బీటెక్ కోర్సులు చేసినవారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందనే భరోసా కూడా ప్రధాని చెప్పలేదు. అరవై ఏళ్లుగా అపసవ్య విధానాలతో అల్లాడుతున్న భారత విద్యా వ్యవస్థలో ఎందుకీ అనవసర ప్రయోగాలు? భారతీయ సంస్కృతికి పట్టం కట్టాలనే పేరుతో విద్యారంగంలో భారతీయ భాషలకు పెద్ద పీట వేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలనడం వరకూ అర్థం చేసుకోవచ్చు. దానిని కూడా పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు ఆదరించడం లేదనుకోండి. ఇక ఉన్నత సాంకేతిక విద్యలు మాతృభాషల్లో/ప్రాంతీయ భాషల్లో నేర్పాలనేది పాలకుల స్వీయ మానసిక ధోరణి తప్ప ఆచరణయోగ్యమైంది కాదు. ఒకవేళ అమలైతే ఈ ప్రాజెక్ట్ కూడా ఫీజు రీయింబర్సుమెంటు పథకం ఉన్న తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ కళాశాలల కంటే ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలకే ఎక్కువగా ఉపయోగపడే అవకాశం వుంది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఈ విద్యా సంవత్సరం నుంచే అనుమతించినందున ఇప్పటికే కొన్ని కార్పొరేట్ కాలేజీలు తెలుగు మీడియంలో సివిల్, మెకానికల్ వంటి ఐదు బీటెక్ కోర్సులను అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ కోర్సులకు ఇప్పటిదాకా ఎవరూ దరఖాస్తు చేసుకోకున్నా ఇంగ్లీషు మీడియంలో సీట్లు లభించని వారిలో ఏదోవిధంగా ఇంజనీర్ కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రాంతీయ భాషల్లో పుస్తకాలు రాలేదు, శిక్షణ పొందిన అధ్యాపకులు లేరు. అయినా ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్ విద్య ప్రారంభమైనట్లు చెప్పడంలోనే కేంద్రప్రభుత్వ అత్యుత్సాహం వ్యక్తమవుతోంది. తీయ విద్యా విధానం 2020 అమల్లోకి వచ్చి ఇటీవల ఏడాది పూర్తయింది. ఈ విధానంలో భాగంగా ప్రధాని ప్రారంభించిన విద్యా కార్యక్రమాల్లో భాషకు సంబంధిన రెండు విషయాలు విస్తుగొలుపుతున్నాయి. జులై 29న ప్రధాని తన ప్రసంగంలో 'జాతిపిత దూరదృష్టితో చేసిన ఆలోచనను నెరవేర్చేందుకే మాతృభాషలో విద్యాబోధన అంశాన్ని నూతన విద్యా విధానంలో చేర్చాం' అన్నారు. ఇప్పటిదాకా విద్యా బోధన మాతృభాషలో లేదని ప్రధానమంత్రి అభిప్రాయమా? ప్రభుత్వ పాఠశాలల్లో మాతృభాషలోనే బోధన జరుగుతుందనే విషయం ఆయనకు తెలియదా? లేక ఇంగ్లీష్ మీడియం మాత్రమే ఉండే ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల గురించి చెప్పినట్లు అనుకోవాలా? ఒకవేళ అదే అనుకున్నా ప్రైవేటు స్కూళ్ళు ఈ విధానాన్ని ఖాతరు చేయవనే విషయం అందరికీ తెలిసిందే. 'మాతృభాషలో విద్యా బోధన వల్ల దేశంలోని పేద, మధ్యతరగతి, గ్రామీణ, దళిత, ఆదివాసీ, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది' అని ప్రధాని అనడం మరీ వింతగా వుంది. ఇప్పుడు మాతృభాష మాధ్యమం గల పాఠశాలల్లో పిల్లల్ని చదివిస్తూ నష్టపోతున్నామని బాధపడుతున్నది ఈ వర్గాల ప్రజలే. సంపన్నులు, అగ్రకులాలు, పట్టణాల్లోని విద్యార్థులు దర్జాగా ప్రైవేటు ఇంగ్లీషు మీడియమ్ స్కూళ్లలో చదువుతున్నారు. ఈనాటి మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలో ఇంగ్లీషులో నైపుణ్యాలు ఉన్నవారికే ఉద్యోగాలు వస్తున్నాయనే విషయమూ తెలిసిందే. అందుకు విరుద్ధంగా యువత భవిష్యత్తు కోసమే ప్రాంతీయ భాషల్లో విద్యా బోధన చేయబోతున్నట్లు చెప్పడం అసంబద్ధంగా ఉన్నది. ఒకపక్క ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, సంపన్నులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిల్లలు అందరూ ఇంగ్లీషు మీడియంలోనే చదువుతుండగా బడుగు బలహీన వర్గాల ఉద్ధరణకే మాతృభాషకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పడం సమంజసంగా లేదు. ఇక, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగంలో తెచ్చిపెడుతున్న అనవసర పథకాల్లో ప్రాంతీయ భాషల్లో సాంకేతిక విద్య ఒకటి. ఎనిమిది రాష్ట్రాల్లోని 14 ఇంజనీరింగ్ కళాశాలలు హిందీ, తమిళం, తెలుగు, మరాఠీ, బంగ్లా మాధ్యమాల్లో బోధనను ప్రారంభించడం తనకెంతో ఆనందం కలిగించినట్లు మోడీ మురిసిపోవడం ఎవరికీ నచ్చలేదు. ఆ ప్రకటన చేసిన జూలై 29 సాయంత్రం నాటికి ట్విట్టర్?లో వచ్చిన లైకులు 709, రీట్వీటులు 298 మాత్రమే. ఇంజనీరింగ్ విద్య ప్రాంతీయ భాషల్లో కావాలని ఎవరు అడిగారు? ఆ కాలేజీల్లో పని చేసే ఫ్యాకల్టీ కూడా ప్రధాని ప్రకటనను స్వాగతించలేదు. ఈ చర్యతో దేశ విద్యారంగంలో కొంత ప్రాచుర్యంలో వున్న ఇంజనీరింగ్ విద్య కూడా దెబ్బతినే పరిస్థితి కనపడుతోంది. బీటెక్ చేసిన వారిలో కూడా ఉద్యోగాలు పొందేవారి సంఖ్య ఏయేటికాయేడు తగ్గిపోతోంది. భారతదేశంలో ప్రతి ఏటా 15లక్షల మంది ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేస్తున్నా వారిలో 20శాతం మంది మాత్రమే ఇంజనీరు ఉద్యోగాలకు అర్హత సాధించగలుగుతున్నారని 'ఎంప్లాయబిలిటీ సర్వే 2019' పేర్కొన్నది. ఉదారవాద సంస్కరణలతో అవసరానికి మించి ఇంజనీరింగ్ కాలేజీలు నెలకొల్పడం, నాణ్యమైన టీచింగ్ ఫ్యాకల్టీ లేకపోవడం, కరిక్యులం అప్డేట్ కాకపోవడంతో పాటు విద్యార్థులకు ఇంగ్లీష్ పరిజ్ఞానం, కమ్యూనికేటివ్ స్కిల్స్ లేకపోవడాన్ని ఈ సర్వే ముఖ్యమైన లోపాలుగా గుర్తించింది. కార్పోరేట్ సంస్థల్లోను, మల్టీ నేషనల్ కంపెనీల్లోను, విదేశాల్లోను ఉద్యోగాలకు అవసరమైన ఐటీ, కంప్యూటర్ సబ్జెక్టుల్లో బీటెక్ చేసిన వారికి కూడా ఇంగ్లీష్ మీద పట్టులేకపోవడం పెద్ద లోపంగా ఉంది. సాంకేతిక విద్యలో కొత్తగా ప్రవేశిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ మున్నగువాటికి ఇంగ్లీష్ పరిజ్ఞానం అనివార్యం. ఈ నేపథ్యంలో తెలుగు, తమిళం తదితర ప్రాంతీయ భాషల్లో బీటెక్ కోర్సులు చదివిన యువకులు ఏమి చేయాలి? ఎక్కడ పకోడీలు అమ్ముకుని బతకాలి? తమిళనాడులో పదేళ్ల క్రితం నుండే తమిళ మీడియంలో ఇంజనీరింగ్ విద్య అమల్లో వుంది. కానీ రెండు శాతం మంది కూడా ఆ కోర్సు తీసుకోవడం లేదు. మాతృభాషలో ఇంజనీరింగ్ చదివితే ఉద్యోగాలు రావనే విషయం తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలుసు. ఆ విషయం కేంద్రప్రభుత్వానికి తెలియదా? ప్రాంతీయ భాషల్లో బీటెక్ కోర్సులు చేసినవారికి ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందనే భరోసా కూడా ప్రధాని చెప్పలేదు. అరవై ఏళ్లుగా అపసవ్య



విధానాలతో అల్లాడుతున్న భారత విద్యా వ్యవస్థలో ఎందుకీ అనవసర ప్రయోగాలు? భారతీయ సంస్కృతికి పట్టం కట్టాలనే పేరుతో విద్యారంగంలో భారతీయ భాషలకు పెద్ద పీట వేస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రచారం చేస్తోంది. ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలనడం వరకూ అర్థం చేసుకోవచ్చు. దానిని కూడా పిల్లల భవిష్యత్తు దృష్ట్యా తల్లిదండ్రులు ఆదరించడం లేదనుకోండి. ఇక ఉన్నత సాంకేతిక విద్యలు మాతృభాషల్లో/ప్రాంతీయ భాషల్లో నేర్పాలనేది పాలకుల స్వీయ మానసిక ధోరణి తప్ప ఆచరణయోగ్యమైంది కాదు. ఒకవేళ అమలైతే ఈ ప్రాజెక్ట్ కూడా ఫీజు రీయింబర్సుమెంటు పథకం ఉన్న తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ కళాశాలల కంటే ప్రైవేటు కార్పొరేట్ కాలేజీలకే ఎక్కువగా ఉపయోగపడే అవకాశం వుంది. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఈ విద్యా సంవత్సరం నుంచే అనుమతించినందున ఇప్పటికే కొన్ని కార్పొరేట్ కాలేజీలు తెలుగు మీడియంలో సివిల్, మెకానికల్ వంటి ఐదు బీటెక్ కోర్సులను అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ కోర్సులకు ఇప్పటిదాకా ఎవరూ దరఖాస్తు చేసుకోకున్నా ఇంగ్లీషు మీడియంలో సీట్లు లభించని వారిలో ఏదోవిధంగా ఇంజనీర్ కావాలనుకునేవారు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రాంతీయ భాషల్లో పుస్తకాలు రాలేదు, శిక్షణ పొందిన అధ్యాపకులు లేరు. అయినా ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్ విద్య ప్రారంభమైనట్లు చెప్పడంలోనే కేంద్రప్రభుత్వ అత్యుత్సాహం వ్యక్తమవుతోంది.

# ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్





విజయవాడ, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృ ద్ధి సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా రాష్ట్ర మంత్రులు బాలినేని శ్రీని వాస్ రెడ్డి ,పేర్ని నాని ,వెల్లంపల్లి శ్రీనివాస్ ,కొడాలి నా ని , ఎమ్మెల్యేలు మేరుగు నాగార్జున ,కొక్కిలిగడ్డ రక్షణ నిధి ,గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ,దూలం నాగేశ్వరరావు ,వ సంత కృష్ణ ప్రసాద్ ,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ,డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు ,సామినేని ఉ దయభాను ,మల్లాది విష్ణు ,విజయ వాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి ,బొప్పన భవ కు మార్ ,దేవినేని అవినాష్ లతో కలిసి మహానేత వైఎ స్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళు లర్పించారు.ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం ఏ పీ ఎఫ్ డి సి చైర్మన్ డాక్టర్ మొండితోక అరుణ్ కుమా ర్ మాట్లాడుతూనాపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించిన ముఖ్య మం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాన న్నారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రగతికి అహర్నిశలు పా టుపడుతూ ,రాష్ట్ర అటవీ శాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టి అటవీ అభివృద్ధి కొరకు నాపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా నియమించినందు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేసుకుం టున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ దాదాపు 50 వేల హెక్టార్లలో యూకలిప్టస్, వెదురు ,జీ డిమామిడి ,కాఫీ మరియు టేకు తోటలు పెంచి ,రాష్ట్ర అటవీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ అటవీ ఉ త్పత్తులపై ఆధారపడిన పరిశ్రమలకు నాణ్యమైన ముడి సరుకును, సేవలను అందిస్తూ లాభాలను గడి స్తున్న స్వయం పోషకమైన సంస్థ అభివృద్ధికి ,ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలు ,ఆలో చనలకు అనుగుణంగా పనిచేస్తూ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు రాష్ట్ర ప్ర భుత్వ సహకారంతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్లాంటేష న్ కార్యక్రమాలు మరియు ఎకో టూరిజం కార్యక్రమా లు చేపడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంస్థని అభి వృ ద్ధి పథంలో నడిపి స్తూ మెరుగైన సేవలు అందిం చేం దుకు పని చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో ఏపీ ఎఫ్ డీసీ అధి కారులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు ,కార్యకర్తలు ,అభిమా నులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







## జై అరుణ్ అన్న నినాదాలతో హెూరెత్తిన నందిగామ

నందిగామఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ అటవీ అ భివృద్ధి సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మానికి మొండితోక అరుణ్ కుమార్ విజయవాడబయల్దేరినారు.ఆయనతో కలిసి వేలాదిగా బయ లు దేరిన వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.ఈకార్యక్ర మంలో భాగంగాముందుగాఅయన మహానేత వై యస్ రాజ శేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.వందలాది కార్ల ర్యాలీతో భా రీ కాన్వాయ్ గా విజయవాడ వస్తున్న నందిగామ పా ర్టీ శ్రేణులు , అభిమానులు ఆయనవెంట నడిచారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



పొన్నూరు, ఆగష్టు 5 ప్రజా పాలన ప్రతినిధి:కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసైన ఒక వ్యక్తి బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పొన్నూరు పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ ప్రసాద్ కథనం ప్రకారం పొన్నూరు మండలం ఉప్పర పాలెం గ్రామానికి చెందిన వేల్పూరి శ్రీనివాసరావుకు ఇద్దరు భార్యలు వున్నారు. రెండవ భార్య తో ఆయన స్థానిక 27 వ వార్డు తుకారం మిల్లు దగ్గర అద్దె ఇంట్లో నివాసం ఉ ంటున్నాడు. ఈ నేపథ్యంలో గత వారం పదవ తరగతి చదువుతున్న తన కుమార్తె కు వివాహం చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ కుమార్తె అందుకు అంగీకరించక పోవడంతో కుటుంబం లో కలతలు మొదలయ్యాయి.అంతేగాక ఆర్థిక ఇబ్బందుల్లో కుటుంబం కొట్టుమిట్టాడుతోంది. ఈ నేపథ్యంలో మానసిక సంక్షోభానికి గురైన శ్రీనివాసరావు మద్యం సేవిస్తూ స్థిరత్వాన్ని కోల్పోయాడు. దీనితో మనస్థాపం చెంది మద్యం మత్తులో ఇంట్లోనే ఉరి వేసుకున్నాడని ఎస్.ఐ తెలిపారు. కుటుంబ సభ్యులు శ్రీనివాసరావును పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడని పేర్కొన్నారు. పట్టణ ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెరుగుతున్న కోవిడ్ పట్ల ఆంక్షలు కఠినంగా ఉండాలి



పొన్నూరు, ఆగష్టు 5ప్రజా పాలన ప్రతినిధి:కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు కఠిన ఆంక్షలు విధించాలని కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ అన్నారు. గురువారం పొన్నూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెరుగుతున్న కోవిడ్ కేసులు పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రోజురోజుకు కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు జాగురూకతతో వ్యవహరించాలని సూచించారు. విదేశాలు, పొరుగు రాష్ట్రాల నుండి వచ్చే వారిపై ఆంక్షలు విధించి, బేసిక్ క్వారంటైన్ పూర్తైనతరువాతే రాష్ట్రంలోకి అనుమతించాలని, ఈ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు. మొదటి మరియు రెండవ ఉధృతులు రాష్ట్రంలో లక్షలాది మంది జీవితాలను చిన్నాభిన్నం చేశాయని, అవగాహనా లేమితో మొదటి ఉధృతికి ప్రజలు ఆర్థికంగా నష్టపోగా, అలసత్వం తో రెండవ ఉధృతికి లక్షలాదిమంది ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి ఇప్పటినుండే నివారణ చర్యలకు ఉపక్రమించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధంచేయాలన్నారు. గత రెండు కోవిడ్ ఉధృతులు నేర్పిన పాఠాలతో ఈసారి ముందస్తు చర్యలకు ఉపక్రమించి, ప్రజల ధన, ప్రాణ నష్టాలనుండి కాపాడాలని, ఈసారి అలసత్వం ప్రదర్శిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## మామిళ్లపల్లిలో అభివృద్ధి పనులు



పొన్నూరు, ఆగస్టు5 ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు మండల పరిధి మామిళ్ళపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ జాలాది యానాది రావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్నఇంద్రమ్మ లేఅవుట్ లో సి సి రోడ్డు కీ వాల్ వర్క్ ప్రారంభించారు.సీసీ రోడ్డు వేసేందుకు పిచ్చిమొక్కలు, ముళ్లపొదల్లో తొలగించారు.అనంతరం సర్పంచ్ జాలాది మాట్లాడుతూ ముఖ్య మంత్రిజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని దీనికి ఉదాహరణ మామిళ్ళపల్లి గ్రామం అన్నారు.సి సి రోడ్డు త్వరగా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కరీముల్లా,సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ కార్యాలయంలో జగనన్న పచ్చ తోరణం




ఏలూరు,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ఏలూరు ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన జగనన్న పచ్చ తోరణం.. వన మహోత్సవం 2021 వ కార్యక్రమాన్ని ఏపీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి చోడగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దేవప్రకాశ్ మరియు శ్రీనివాస్, ఇరిగేషన్ ఉద్యోగులు మొక్కలు నాటి వృక్షో రక్షతి రక్షితః..నినాదాలు ఇచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం లో ప్రతీ పౌరుడు మొక్కలు నాటితే పర్యావరణానికి మంచి జరుగుతుందని,,దేశానికి సకాలంలో వర్షాలు కురిసి దేశం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు.. ఈ ఈ శ్రీ దేవప్రకాశ్ మాట్లాడుతూ మొక్కలు నాటితే అవి పెరిగి మంచి ఆక్సిజన్ ఇచ్చి ప్రజలకు ఉపయోగకరం గా వుంటుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ సూపరింటెండెంట్ దిరిసాల రవికుమార్,, మేరుగ మధుసూదనరావు, దివి చక్రవర్తి,, తెర్లీ జయరాజు వీరేంద్ర, సత్యశ్రీ,, కృష్ణవేణి ,,దివ్య, ఎన్జీవో మహిళా విభాగం ప్రతినిధులు తోట కుసుమ కుమారి ,సత్య భారతి , సుజాత, నాగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

## మన్నవ లో వ్యాక్సినేషన్ కార్యక్రమం



పొన్నూరు, ఆగస్ట్5 ప్రజా పాలన ప్రతినిధి : మండల పరిధిలోని మన్నవ గ్రామంలో గు:రువారం ప్రాథమికఆరోగ్య కేంద్రంలో వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. కోవిషీల్డ్, కోవ్యాక్సిన్ ఇంజెక్షన్లను ప్రజలకు డాక్టర్ కనపర్తి ఝాన్సీ రాణి వేశారు. గర్భవతులకు, బాలింతలకు, 60 సంవత్సరాల పైబడిన వయసువారితో పాటు ఐదు సంవత్సరాల పిల్ల తల్లులకు వ్యాక్సిన్ వేశారు.అనంతరం ఝాన్సీరాణి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరువ్యాక్సిన్ వేయించుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని తప్పనిసరిగామాస్కులు ధరించాలని సూచించారు. కార్యక్రమం లో వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ స్వగృహకల్పన వేలంపాటలకు స్పందన నామమాత్రమే



వేటపాలెం, ఆగష్టు5 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని నాయునిపల్లిలోని రాజీవ్ స్వగృహలోని ఇండ్లు, ఇండ్ల స్థలములు విక్రయానికి వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు అసంస్థ జి.ఎం.హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 15 నుండి నవంబరు 5వతేదివరకు ఈ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 330 భవనాలు, 85 ప్లాట్లు విక్రయం వేలం ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చదరపు గజం 400 ల పైచిలుకు ఉంటుందన్నారు. అయితే భవనాల నిర్మాణాలలో నాణ్యత లొపాల వల్ల, ఖాళీ ప్లాట్లు రిజిస్ట్రేషన్లలో జాప్యం కారణంగా వేలం పాటలకు హాజరయ్యేవారిలో స్పందన అంతంత నామమాత్రంగా ఉందని పలువురు పెదవి విరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం - పర్యావరణాన్ని కాపాడుదాం



వేటపాలెం, ఆగష్టు5 (ప్రజాపాలన ప్రతినిది): మొక్కలు నాటుదాం, పర్యావరణాన్ని కాపాడుదామని రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ అన్నారు. గురువారం రామన్నపేట గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో మొక్కలునాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యతను తీసికోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బెల్లంకొండ ప్రసాదరావు, ఉపాధి హామి ఏపివో వి.సుధారాణి, పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా శ్రేణులను అడ్డుకున్న పోలీసులు




వీరులపాడు ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: వీరులపాడు మం డలం పలు గ్రామాల నుంచి తెదేపా నాయకులు మా జీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు బెయిల్ పై విడుదల అవుతున్న సందర్భంగా, ఉమామహేశ్వరరావు కు స్వాగతం పలికేందుకు బ యలుదేరిన వీరులపాడు మండల తెదేపా నాయకు లను ఇబ్రహీంపట్నం వద్ద అడ్డుకొని వీరులపాడు తర లించిన పోలీసులు.

## తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా



వేటపాలెం, ఆగష్టు5 (ప్రజాపాలన ప్రతినిధి): తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని ఐసిడియస్ ప్రాజెక్టు సిడిపివో కె ఉమ అన్నారు. గురువారం స్థానిక ఐసిడియస్ సమావేశ మందిరంలో మండల స్థాయి తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కతల్లి ప్రసవించిన వెంటనే బిడ్డకు తల్లిపాలు ఇవ్వటం ద్వారా బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలిగేందుకు, బిడ్డకు రోగ నిరోదక శక్తిని పెరిగేందుకు తోడ్పడుతుందన్నారు. అనంతరం సూపర్ వైజర్ సునంద మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామన్నపేట సర్పంచి కందేటి రమణ, పిహెచ్సి వైద్యాధికారి ఎం.ప్రభాకరరావు, మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ సిహెచ్ రూతమ్మ, సూపర్ వైజర్లు అంగన్ వాడి కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం పూర్తిగా నిషేధం



ఆలమూరు ప్రజా పాలన ప్రతినిధి: గ్రామ వీధులను మీ సమీప పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిగా నిషేధమని ఆలమూరు ఎంపీడీవో జేఏ ఝాన్సీ, మడికి గ్రామ సర్పంచ్ యూ లక్ష్మీ మౌనిక, గ్రామ కార్యదర్శి కె మోక్షాంజలి తెలిపారు. ఆలమూరు మండలం మడికి గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో మడికి గ్రామ వీధుల్లో పర్యటించారు. ప్రతి వారము తుక్కును సేకరించే ట్రాక్టర్ ప్రతి వీధిలో తిరుగుతుందని ట్రాక్టర్ వచ్చినా తుక్కును బహిరంగ ప్రదేశాల్లో వేయటం నిబంధనలకు విరుద్ధమని హెచ్చరించారు. మండల పరిధి మడికి గ్రామంలో రోడ్లపైనే చెత్తవేయడంతో యుద్ధ ప్రాతిపదికిన జెసిబితో ట్రాక్టర్ల ద్వారా తుక్కును తరలించారు. మండలంలోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం తప్పనిసరిగా ప్రజలందరూ పాటించాలని ఆమె కోరారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించే కాలమని ప్రతి ఒక్కరూ బాధ్యతని జాగ్రత్తలు వహించి సంపూర్ణ పారిశుధ్యం పాటించాలని అన్నారు

# బిసిల అభ్యున్నతియే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం - మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ





చీరాల(ఒంగోలు) ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: : బీసీల అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ స్పష్టం చేశారు. బీసీ ల అభ్యున్నతికి వారి అభివృద్ధికై, ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత, వైసీపీ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు నియోజకవర్గ పరిధిలో, పలు ప్రాంతాల్లో ఉన్న చేనేతమగ్గాలను, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. చేనేతల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అందుతున్నాయో, లేదో, మంత్రి అడుగగా, నేతన్న నేస్తం ద్వారా, ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న ఆర్థికసహాయం, చాలా తోడ్పాటుఇస్తుందని, చేనేతలు మంత్రికి ఆనందం వ్యక్తంచేస్తూ తెలియజేశారు. సీఎం చేనేతవర్గాలను అభివృద్ధి చేసే దిశగా, పాలనసాగిస్తున్నారని మంత్రి తెలియచేసారు. ఆయా కార్యక్రమాలలో మంత్రివెంట వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చేనేత కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, వైసీపీ నేతలు, టస్ట్ సభ్యులు పాల్గొన్నారు

– సనాతన్ జీవన్ ట్రస్ట్‌ను సందర్శించిన మంత్రి

ప్రకాశం జిల్లా చీరాల నియోజకవర్గ పరిధిలోని, కొత్తపేట పంచాయతీ నందలి, సనాతన్ జీవన్ ట్రస్ట్‌ను, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సందర్శించారు. ట్రస్ట్ వారు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకొని అభినందించారు గోశాల గోసంరక్షణ వంటి కార్యక్రమాలు, ట్రస్ట్ వారు చాలా అద్భుతంగా నిర్వహిస్తున్నారని, ప్రాచీన జీవన వైద్య విధానాన్ని డాక్టర్ శశిధర్ నాడీ వైద్యం ద్వారా, అందిస్తున్న సేవలకు మంచి ఆదరణ లభిస్తుంది అన్నారు. నాడీ వ్యవస్థ ద్వారా, శరీరంలోని సమస్యలను తెలుసుకునే వైద్యం అందించడం చాలా గొప్పవిషయం అని, డాక్టర్ శశిధర్ ని ప్రశంసించారు. నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న సనాతన జీవన్ ట్రస్ట్ ను సందర్శించడం చాలాసంతోషంగా ఉందన్నారు. తొలుత ట్రస్ట నిర్వాహకులు, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణను సాదరంగా ఆహ్వానించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ట్రస్ట్ సేవాకార్యక్రమాలను డాక్టర్. శశిధర్, ట్రస్ట్ సభ్యులు వివరించారు. సనాతన జీవన్ ట్రస్ట్ వారు, స్ఫూర్తిదాయకంగా సామాజిక సేవాకార్యక్రమాలనుచేస్తున్నారని ఈ సందర్భంగా మంత్రి ట్రస్ట్‌వారిని వారి సేవలను కొనియాడారు.

## దిశా యాప్‌పై అవగాహన




కొత్తపేట ప్రజాపాలన ప్రతినిధి: శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతన రావులపాలెం మండలం రావులపాలెంలో దిశా చట్టం మరియు ఆప్‌లపై అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు ఈ ఈ కార్యక్రమంలో లో అమలాపురం డీఎస్పీ మాధవరెడ్డి, అమలాపురం సబ్ కలెక్టర్ వసంతారాయుడు, రాజమండ్రి సబ్ కలెక్టర్ ఇలాకీయా, దిశా డీఎస్పీ సుంకర మురళీమోహన్ మరియు నియోజకవర్గంలోని 4 మండలాల నుండి మహిళలు, వాలంటీర్లు, మహిళా ఉదోగులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన అక్కాచెల్లెళ్లకు దిశ యాప్ ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఒక అన్నగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిశా చట్టాన్ని మరియు దిశా యాప్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని మహిళలందరూ ఈ దిశా యాప్ ను తమ స్మార్ట్ ఫోన్లనందు ఇన్స్టాల్ చేసుకోవాలని, ఆపద సమయంలో దిశ యాప్ నందు %ూూూ% బటన్ నొక్కడం ద్వారా పోలీస్ వారి సహాయం పొందవచ్చని తెలియచేసారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గా సాక సతీష్



కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి: మండల బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు గా గంటి గ్రామానికి చెందిన సాక సతీష్ ని నియమించినట్టు రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం, మండల బీజేపీ అధ్యక్షుడు పాలాటి మాధవ స్వామి తెలిపారు. రాష్ట్ర స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం నివాసంలో జరిగిన సమావేశంలో మండలం లో అధిక సంఖ్యలో ఎస్సీ యువకులు బీజేపీ పార్టీలో జాయిన్ అయ్యారు వీరికి సత్యానందం బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సత్యానందం మాట్లాడుతూ బీజేపీ పార్టీలో దళితులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ మధ్య జరిగిన మంత్రి వర్గ విస్తరణలో అధిక సంఖ్యలో ఎస్సీ లకు మంత్రిపదవులు కేటాయించి గౌరవించారు అని సత్యానందం అన్నారు. పార్టీలో కూడా ఎక్కువ మందికి సముచిత స్థానం కల్పించిన వ్యక్తి నరేంద్రమోదీ అని కొనియాడారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల ఎస్సీమోర్చా మండల అధ్యక్షుడు సాక సతీష్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన పార్టీ బాధ్యత ను సమర్థవంతంగా నిర్వహిస్తాను అని త్వరలోనే మండలం పూర్తి కమిటీలు వేస్తాను అని తనకు ఈ పదవి రావడం పట్ల మండల కమిటీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బల్ల రాజు ,బొజ్జ రమేష్,పోతూ అర్జున్ కుమార్,బొందు పాటి రాజేష్,గూటం మనోహర్,బద్దె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనంతోనే పర్యావరణ పరిరక్షణ

### ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి కూర్మనాథ్



పార్వతీపురం, ఆగష్టు 05:– ప్రజాపాలన ప్రతినిధి: మొక్కలు విస్తారంగా నాటడం వలన పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం, ఆరోగ్య, అభివృధి కి సహకరిచినట్లే అని ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి పేర్కొన్నారు. ఆగస్ట్ 05 న వనమహోత్సవం సందర్భంగా ప్రాజెక్టు అధికారి పార్వతీపురం డోకుసిల గ్రామంలో గిరిజన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాటశాల ఆవరణలో జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ మొక్కలను పెంచడం, చెరువులు శుభ్రపరచడం వంటి మంచి కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని, మొక్కలు నాటితే పని అయిపోయినట్లు కాదు ఆమొక్కలకు రక్షణ కల్పిస్తూ వాటికి సమయానికి నీరు అందించి మొక్క ఎదుగుదలకు సహకరించాలన్నారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యవంతులు చేసి మొక్కలు నాటే కార్యక్రమంలో అందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ వనమహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమానికి అటవీ శాఖ అధికారులు, పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం



చీరాల(ఒంగోలు)ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: : బట్టా మోహనరావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ చైర్మన్ బట్టా మోహన్‌రావు మనమరాలు బట్టా నీహా, జన్మదిన సందర్భంగా చీరాలమండలం జాండ్రపేటలో పేదలకు భారీఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి మంగళ, శని వారాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ట్రస్టు వారు, గురువారం ప్రత్యేకించి చిన్నారి నీహా పుట్టినరోజు సందర్భంగా, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే ట్రస్టు నిర్వాహకులు, ట్రస్ట్ చైర్మన్ మనుమరాలు నీహా, నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా అన్నదాన స్వీకరించిన పేదలందరూ ఆశీర్వదించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని, ట్రస్ట్ చైర్మన్ బట్టా మోహనరావు పిలుపునిస్తూ, అన్నదాన కార్యక్రమంతో పాటు మాస్కులు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ పుష్పవల్లి సభ్యులు రమేష్, పరంజ్యోతి, రోహిణి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## చీరాల మున్సిపల్ కమీషనర్ కు, ధర్నా నోటీసు అందజేసిన యుటిఎఫ్ పట్టణశాఖ నాయకులు



చీరాల(ఒంగోలు) ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ కార్యాలయాల ఎదుట, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, 6వ తేదీ ధర్నా చేపట్టబోతున్నట్లు, మున్సిపల్ కమిషనర్ సి హెచ్. మల్లేశ్వరరావుకి యుటిఎఫ్ నాయకులు ధర్నా నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ జానీబాషా, జిల్లా ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు ,గౌరవాధ్యక్షులు పి.సురేష్, పట్టణశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యన్.రాజేష్ ,ఎస్ వి సుబ్బారెడ్డి ,సహాధ్యక్షుడు సయ్యద్ జానీ భాష, కోశాధికారి వెలుగొండ రెడ్డి, సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, ఎమ్.సీతారామిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, మున్సిపల్ ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని,పదోన్నతులు చేపట్టాలని, అప్గ్రేడ్ చేసిన పాఠశాలల్లో, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేసి, పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తికి అనుగుణంగా, అన్ని పురపాలక పాఠశాలలో, పోస్టులు మంజూరు చేయాలని, బదిలీలు చేపట్టాలని, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు డి డి ఓ అధికారాలు ఇవ్వాలని, మొదలైన ప్రధాన డిమాండ్లతో, 6వ తేదీ చేపడుతున్న ధర్నాలో, ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు .

## ప్రాధమిక పాఠశాలలు కుదింపు తగదు

### పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి

ప్రజా పాలన ప్రతినిధి కొత్తపేట: నూతన విద్యావిధానం పేరిట ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం కుదిస్తోంది,రాష్ట్రంలో 3654 ప్రాథమిక పాఠశాలలు మూతపడనున్నాయి. అయినా ఒక్క పాఠశాల కూడా మూతపడవని ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. నాణ్యమైన విద్యలో రాష్ట్రం 3 వ స్థానం నుండి నేడు 19 వ స్థానానికి దిగజారింది. ఈ విధానం వలన మరింత దిగజారే ప్రమాదం ఉంది. ప్రాథమిక విద్యను అందరికి అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపట్టినవి. ఉమ్మడి రాష్ట్రంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ప్రాథమిక పాఠశాల ఊరికి దూరంగా ఉంటే విద్యార్థులు మధ్యలో బడి మానేస్తున్నారనే ఉద్దేశంతో ప్రతి కిలో మీటరుకు ఒక్క పాఠశాల ఉండాలనే తలంపుతో పెద్ద ఎత్తున దళిత, గిరిజన వాడలలో కూడా ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగింది. నేడు వైస్సార్ సి పి ప్రభుత్వం నూతన విద్యా విధానం పేరట ప్రాథమిక పాఠశాలను కుదించడానికి ప్రయత్నం చేస్తుంది. నూతన విద్య విధానం ప్రకారం 1,2 తరగతులను అంగన్వాడీ కేంద్రాలలోకి,3,4,5 తరగతులను దగ్గర్లోని ఉన్నత పాఠశాలలులో విలీనం చేయబోతున్నారు. ప్రభుత్వం నిర్ణయాలను మార్చుకొని బడులను కొనసాగించాలని కోరుతున్నాం అన్నారు. .

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం విరమించుకోవాలి




విశాఖపట్నం,ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ స్టీల్లో ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని బీజేపీ ప్రభుత్వం విరమించుకోవాలని పూలే, అంబేద్కర్ రాజనీతి సమితి, అంబేద్కర్ టీవీ ఛానల్ డైరెక్టర్ మాటూరి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం విశాఖ లో అల్ ఇండియా రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్, విశాఖ అఖిల పక్షాల జేఏసీ కి మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమం లో %ఖుజూతీజూఖ% ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు రావు, అధ్యక్షులు బిటి మూర్తి యాదవ్, కోటేశ్వరరావు, ఆర్. బాబు రావు, యం. చంద్రశేఖర్ రావు, జె. కోటేశ్వరరావు రావు, ఆర్. ఎమ్. ఎస్. పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నవనీత్ కౌర్‌కు అమరావతి పుస్తకం అందజేత

న్యూఢిల్లీ: మహారాష్ట్ర అమ్రావతి ఎంపీ నవనీత్ కౌర్‌ని ఏపీ అమరావతి మహిళా రైతులు కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతిపై ది అన్ టోల్డ్ స్టోరీ ఆఫ్ అమరావతి పుస్తకాన్ని ఆమెకు అందజేశారు. జై అమరావతి... సేవ్ అమరావతి .. సేవ్ ఆంధ్రప్రదేశ్ అని ఈ సందర్భంగా ఎంపీ నవనీత్ కౌర్ నినాదాలు చేశారు. అమరావతిలో జరగతున్న రైతుల ఆందోళనను నవనీత్ కౌర్‌కి దృష్టికి తీసుకెళ్లారు అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన అంశాన్ని ఆమెకు తెలిపారు. రాష్టంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలను ఎంపీ నవనీత్ కౌర్‌కి అమరావతి రైతులు వివరించారు.

## వైసీపీ ప్రభుత్వానివి కక్షపూరిత రాజకీయాలు

### – టీడీపీ నేతలు నాగుల్ మీరా, బుద్ధా వెంకన్న



ఇబ్రహీంపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: వైసీపీ ప్రభుత్వం టీడీపీ నాయకుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తుందని పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మండిపడ్డారు. గడ్డమణుగులో జరిగిన దాడి కేసులో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో పాటు అరెస్టు అయిన టీడీపీ మండల అధ్యక్షుడు రామినేని రాజశేఖర్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. రాజశేఖర్ సతీమణి సంధ్య, తల్లి బేబీ సరోజిని, సోదరుడు విజయ్ చంద్రశేఖర్ ను కలిసి అధైర్య పడొద్దని, పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో నాగుల్ మీరా, బుద్ధా వెంకన్న మాట్లాడుతూ కొండపల్లి రిజర్వ్ ఫారెస్టులో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కొండపల్లి బొమ్మలకు వినియోగించే తెల్లపునికి చెట్లను సైతం నరికి అక్రమ మైనింగ్ చేయడం దారుణమన్నారు. ప్రశ్నించిన వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. అక్రమ కేసులకు టీడీపీ బెదరదని స్పష్టం చేశారు. టీడీపీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్నారు. అభివృద్ధిలో సున్నాగా ఉన్న వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులో మిన్నగా తయారైందని విమర్శించారు. ప్రకృతి సంపద శాశ్వతమని, అక్రమార్జన కాదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతిఒక్కరికి సమాధానం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు జంపాల సీతారామయ్య, అవుటి రాజేశ్వరరావు, కాకి నాగరాజు, గొర్నేని పిచ్చేశ్వరరావు, షేక్ సర్వర్ సాహెబ్, కరీముల్లా, చారి, ఇశ్రాయేల్, జమ్ముల వెంకటేశ్వరరావు, కొల్లిమర్ల నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుని మృతి

### – పరారీలో బస్ డ్రైవర్, పోలీసుల అదుపులో బస్



చీరాల(ఒంగోలు) ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: : చీరాల – కారంచేడు రోడ్డులో, కారంచేడుకు చెందిన దగ్గుబాటి హరిబాబు (67)ని, హైద్రాబాద్ నుండి చీరాల వస్తున్న, మార్నింగ్‌స్టార్ ట్రావెల్స్ బస్ ఢీ కొట్టడంతో, అతను అక్కడికక్కడే దుర్మరణం చెందారు. బస్ డ్రైవర్ పరారీకాగా, బస్ ను స్వాధీనం చేసుకుని, మృతదేహాన్ని చీరాల ప్రభుత్వవైద్యశాలకు తరలించి కేసునమోదు చేసి, కారంచేడుపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికుమారుడు ఉమాసుధాకర్ మాట్లాడుతూ, తెల్లవారుజామున మా నాన్న పొలంలో నీళు పెట్టడానికి వెళ్లి సైకిలుపై తిరిగివస్తుండగా, హైదరాబాద్ నుండి చీరాల వైపు వస్తున్న మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ బస్ ఢీ కొట్టడంతో, అక్కడికక్కడే మృతి చెందాడన్న విషయం తెలిసి, వెంటనే ఇక్కడికి చేరుకున్నామని రోదిస్తూ తెలిపారు.

# కాంగ్రెస్ తో జగన్ స్నేహ హస్తమా...?

విజయవాడ, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకృతిలో చర్యకు ?.ప్రతిచర్య ఉంటుంది. అలాగే ప్రతి సంఘటనకూ కూడా మరో చోట జవాబు ఉంటుంది. ప్రతీ దానికీ తెలియకుండానే వేరే బంధం కూడా ఉంటుంది. రాజకీయాల్లో అయితే వీటిని సులువుగా అర్ధం చేసుకోగలరు. జగన్ ఎక్కడ పుట్టారు అంటే కాంగ్రెస్ పొత్తిళ్ళలో అని చెప్పాలి. వైఎస్సార్ పక్కా కాంగ్రెస్ వాది. ఆయన కాంగ్రెస్ లోనే పుట్టారు. అక్కడ ఎదిగారు. ఆ కాంగ్రెస్ సేవలోనే తనువు అర్పించారు. జగన్ కి ఊహ తెలిసిన తరువాత ఆయన ఇంట్లో ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెసే. ఇక జగన్ తండ్రి తరఫున ప్రచారం చేసినా తాను తొలిసారి పోటీ చేసినా కూడా అదే కాంగ్రెస్ నుంచి.జగన్ చాన్నాళ్ళ క్రితం ఒక జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చినపుడు ఒక మాట అన్నారని చెబుతారు. అదేంటి అంటే తాను కాంగ్రెస్ ని క్షమించేశాను అని. గతం గతహా అంటూ ఆయన వేదాంతమూ వల్లించారు. ఇపుడు అవే మాటలు ప్రశాంత్ కిశోర్ వల్లె వేస్తున్నారుట. ఏ కాంగ్రెస్ వల్ల అయితే జగన్ ఈ రోజుకీ తిప్పలు పడుతున్నారో సీబీఐ కేసులు ఎదుర్కొంటున్నారో ఆ కాంగ్రెస్ ని జగన్ క్షమించేశారు అన్నదే ఇక్కడ పాయింట్. ఇక కాంగ్రెస్ కి కెప్టెన్ బాధ్యతలు అప్పగించి టీమ్ ని రెడీ చేస్తున్న ప్రశాంత్ కిశోర్ కూడా కాంగ్రెస్ జగన్ విషయంలో పెద్ద మనసు చేసుకోవాలని అంటున్నారుట.జగన్ కాంగ్రెస్ ని ధిక్కరించారు అన్న ఏకైక కారణంతోనే ఆయన మీద సీబీఐ కేసులు పెట్టారు అన్నది అంతా నమ్మే విషయం. జగన్ అవినీతి చేశారా లేదా అన్నది పక్కన పెడితే ఆయన మీద పెద్ద ఎత్తున కేసులు ఫైయిల్ చేసి పదహారు నెలలు జైలు గోడల మధ్యన కూర్చోబెట్టడం అంటే అది కచ్చితంగా కాంగ్రెస్ కక్ష అనే అంటారు. దాని వల్లనే ఇద్దరికీ చెడింది అని కూడా చెప్పుకోవాలి. ఇపుడు అవే సీబీఐ కేసులు జగన్ తో దోస్తీని కలపడానికి ఆధారం అవుతున్నాయట. వింతగా ఉన్నా ఇదే నిజమని ఢిల్లీ వార్తల సారాంశం.రేపటి రోజున కేంద్రంలో బీజేపీ ఓడితే వచ్చేది కాంగ్రెసే. ఆ సంగతి అందరికీ తెలిసిందే. పెద్ద పార్టీగా జాతీయ పార్టీగా కాంగ్రెస్ నాయకత్వాన్నే అంతా అంగీకరిస్తారు. ప్రశాంత్ కిశోర్ వ్యూహం కూడా అదే. మరి కాంగ్రెస్ వస్తే జగన్ రాజకీయం ఎలా ఉంటుంది. అంటే ఇపుడైతే చెప్పలేరు కానీ రేపటి రోజున మాత్రం గట్టి బంధమే పడుతుంది అంటున్నారు. జగన్ తమకు మద్దతు ఇస్తే ప్రతిగా ఆయన మీద ఉన్న సీబీఐ కేసుల విషయంలో భారీ ఉపశమనం కలిగించడానికి కాంగ్రెస్ పెద్దలు సిద్ధపడతారు అన్నది కూడా ప్రచారంలో ఉంది. ఇప్పటిదాకా బీజేపీని నమ్ముకున్న జగన్ కి అటు వ్యక్తిగతంగానూ, ఇటు రాజకీయంగానూ దెబ్బల మీద దెబ్బలు పడుతున్నాయి. ఆఖరుకు సీన్ ఎంతదాకా వచ్చినంటే తన పార్టీకి చెందిన రెబెల్ ఎంపీ బెయిల్ రద్దు పిటిషన్ దాఖలు చేసి జగన్ కి నిద్రలేని రాత్రులు మిగిలిస్తున్నా బీజేపీ చోద్యం చూస్తోందని వైసీపీ నేతలు నిందించేటంతవరకూ. అందుకే ఇవాళ కాకపోయినా రేపు అయినా వైసీపీ రాజకీయం మారవచ్చు అంటున్నారు. నాడు ఏ పామునైతే జగన్ మీదకు వదిలారో అది కాటేసిన చోట విషాన్ని తీసే విరుగుడు కూడా తమ వద్దే ఉందని కాంగ్రెస్ చెబుతోంది. మరి రాజకీయంగా ధక్కామెక్కీలు తిన్న జగన్ ఈసారి కరెక్ట్ రూట్లోనే వెళ్తారని చెబుతున్నారు.

# మళ్లీ టీడీపీ గూటికి వాసుపల్లి..?

విశాఖపట్టణం, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయమంటే ఇదేనేమో. ఆయన పక్కా తెలుగుదేశం మనిషి. పదిహేనేళ్ళుగా టీడీపీలో ఉంటూ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఇక విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ ప్రెసిడెంట్ గా కూడా పలుమార్లు పనిచేశారు. అటువంటి వాసుపల్లి గణేష్ జగన్ కి జై కొట్టడమే షాకింగ్ న్యూస్. ఎందుకంటే జగన్ సేవ్ విశాఖ పేరుతో 2017లో ఆందోళన చేస్తే జగన్ నడచిన విశాఖ రోడ్లు కలుషితం అయ్యాయని చెప్పి పసుపు నీళ్ళతో వీధులకు వీధులు కడిగిన కరడు కట్టిన టీడీపీ నేత వాసుపల్లి గణేష్ . ఆయన వైసీపీలో గత ఏడాది చేరారు. ఆయన టీడీపీకి వెన్నుపోటు పొడిచారు అంటూ చంద్రబాబు కూడా బాధపడ్డారు. మరి ఇంతలోనే వాసుపల్లి గణేష్ మనసు మారిందా అన్నదే చర్చగా ఉంది.వాసుపల్లి గణేష్ వైసీపీలో చేరడం వెనక ప్రేమ లేదని ఆ పార్టీ నాయకులు అంటారు. ఆయన తన పనులు నెరవేర్చుకునేందుకే అధికార పార్టీలోకి వచ్చారని కూడా దెప్పిపొడుస్తారు. ఇక జీవీఎంసీ ఎన్నికల్లో కూడా అసలైన వైసీపీ నేతలకు టికెట్లు ఇవ్వకుండా తనతో పాటు వచ్చిన టీడీపీ వారికే ఇచ్చారని విమర్శలు ఉన్నాయి. ఇదిలా ఉండగా వాసుపల్లి గణేష్ సైడ్ నుంచి చూస్తే అధికార పార్టీ ఎమ్మెల్యేగా ఉన్నా కూడా పనులు కావడంలేదు అన్న అసంతృప్తి ఆయనలో ఉందని అంటారు. అదే టైమ్ లో ఆయనకు పోటీగా వైసీపీ నేతలు కూడా సౌత్ లో గట్టిగా ఉన్నారు, వారికి హై కమాండ్ అండ ఉందని కూడా అనుమానిస్తున్నారు.ఇక వాసుపల్లి గణేష్ మద్దతుదారులుగా ఉన్న వారి ఆక్రమణల మీద జీవీఎంసీ గునపం దిగిపోయింది. దాంతో వాసుపల్లిలో ఒక్కసారిగా ఆగ్రహం ఉప్పొంగింది. తన వారిని కాపాడుకోలేని ఈ అధికార పార్టీలో ఉండడం ఎందుకు అన్న బాధ కూడా కలిగిందిట. అందుకే ఆయన బాహాటంగానే ఒక్క మాట అనేశారు. రెండేళ్ళ వైసీపీ సర్కార్ ఏలుబడిలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా లేదని ఆయన ఘాటు విమర్శలే చేశారు. అయితే తమ పార్టీలో ఉంటూ ప్రభుత్వం మీద వాసుపల్లి గణేష్ విమర్శలు చేయడమేంటి అని వైసీపీ నేతలు కూడా గట్టిగానే తగులుకుంటున్నారు. ప్రభుత్వ స్థలాలలో దురాక్రమణలను కూలిస్తే ఆయనకు అంత గుస్సా ఎందుకు అని కూడా ప్రశ్నిస్తున్నారు.ఇక వాసుపల్లి గణేష్ కి వైసీపీలో సీన్ అర్ధమైపోయిందిట. వాసుపల్లి విమర్శలతో వైసీపీ పెద్దలు కూడా అలెర్ట్ అయ్యారని టాక్. దాంతో వాసుపల్లి ఇక వైసీపీలో ఉండలేరు అన్న మాట కూడా ఉంది. ఆయన హనీమూన్ ముగిసింది అంటున్నారు. దీని మీద విజయసాయిరెడ్డి దృష్టి పెడతారు అంటున్నారు. వాసుపల్లి గణేష్ మళ్ళీ టీడీపీలోకి వెళ్తారని కూడా టాక్ నడుస్తోంది. ఎటూ విశాఖ సౌత్ లో సరైన లీడర్ లేక ఆ పార్టీ అల్లాడుతోంది. వాసుపల్లి గణేష్ వస్తే కనుక చేర్చుకునేందుకు రెడీ అంటున్నారు. మొత్తానికి వాసుపల్లి గోడ మీద పిల్లి అని వైసీపీ నేతలు అంటూంటే ఆయన భవిష్యత్తు అడుగుల మీద ఇపుడు విశాఖలో చర్చగా ఉంది.

# యూపీలో కమలం అదిరే ప్లాన్

ప్రజల్లో ఉండే భావనలు ఆధారంగా చేసుకుంటూ గెలుపు సాధించడమనేది బీజేపీ మౌలిక సూత్రాల్లో ఒకటి. గతంలో సిద్ధాంతపరమైన పార్టీగా చెప్పుకునే కమలదళం అధికారంలోకి వచ్చాక క్రమేపీ దారి తప్పుతూ వస్తోంది. ఉత్తరప్రదేశ్ లో దీనికి సంబంధించిన ప్రయోగం పెద్ద ఎత్తున చర్చనీయమవుతోంది. జనాభా నియంత్రణకు చట్టం చేయడం ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెబుతోంది. రాజకీయ పదవులకు, సంక్షేమ పథకాలకు ఇద్దరు పిల్లలను మించిన కుటుంబాలను దూరంగా ఉంచాలనేది ఈ కొత్త విధానంలోని లక్ష్యం. గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా యూపీలో బీజేపీ అధికారంలో ఉంది. మరో ఆరేడు నెలల్లో ఎన్నికలకు వెళ్లాల్సిన తరుణంలో హఠాత్తుగా జనాభా నియంత్రణ గుర్తుకు వచ్చింది. అందుకే రాజకీయ ప్రత్యర్తులు అనుమానాస్పద చూపులు సారిస్తున్నారు. ఎన్నికల నాటికి జనాభా నియంత్రణను ప్రధాన ప్రచారాస్త్రం చేసుకోవాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ యోచన చేస్తున్నారు. హిందూ , ముస్లిం వర్గాల వారీగా సమీకరణకు ఇది అత్యంత సులభమైన మార్గంగా ఉపయోగపడుతుందనేది రాజకీయ ఎత్తుగడ. అయితే రాష్ట్రంలో అభివద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడకుండా కేవలం ఇటువంటి ప్రయోగాల వల్ల ప్రజల మెజార్టీ దక్కుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్వాతంత్ర్యానంతరం దేశంలో జనాభా వృద్ధి రేటు విపరీతంగా పెరిగింది. రెండు వేల సంవత్సరం వరకూ ఆ వృద్ధి రేటు పెరుగుతూనే వచ్చింది. అయితే గడచిన రెండు దశాబ్దాలుగా తగ్గుముఖం పడుతోంది. తీవ్రమైన పేదరికం, అసమానతలు ఉన్న సమాజంలో జనాభాను నియంత్రించకపోతే ప్రమాదకరమని తొలిసారిగా ఎమర్జెన్సీ కాలంలో కఠిన చర్యలు తీసుకున్నారు. ఇందిరాగాంధీ కుమారుడైన సంజయ్ గాంధీ అప్పట్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు. ప్రజలు ఇటువంటి నియంత్రణ చర్యలపట్ల తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఎన్నికలలో కాంగ్రెసు ఘోరంగా ఓడిపోవడానికి ఇది కూడా ఒక కారణమనే చెప్పాలి. ప్రజలు స్వచ్ఛందంగా సన్నద్ధం కాకుండా వ్యక్తిగత అంశాల్లో ప్రభుత్వ అతి జోక్యం చెడు ఫలితాలకు దారి తీస్తుందనేందుకు ఇదొక ఉదాహరణ. నియంత్రణ పెద్దగా సక్సెస్ కాలేదు. కానీ రాజకీయంగా పార్టీ చేదు ఫలితాలను చవి చూడాల్సి వచ్చింది. దేశంలో నాలుగున్నర దశాబ్దాల తర్వాత యోగి ఇటువంటి ప్రయోగం చేపడుతున్నారు. ఫలితం ఎలా ఉంటుందనే భావన కంటే ప్రజలలో కలిగించే అలజడే ప్రధానమైన ప్రచారాంశమవుతోంది. భారత దేశంలో ఇటీవల వెలువడిన అనేక పరిశోధనలు దంపతుల సంతానోత్పత్తి సామర్థ్యం పడిపోతోందని వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే నగరాల్లో పిల్లలను కనే సగటు వయసు నలభై సంవత్సరాలకు చేరిపోయింది. ఇది మరింతగా కుచించుకుపోయే ప్రమాదం ఉందని అంచనాలు వేస్తున్నారు. రకరకాల కారణాలతో పట్టణాల్లో వివాహ వయసును స్త్రీపురుషులు పెంచుకుంటున్నారు. గ్రామాల్లో మాత్రమే నిర్దిష్ట వయసు దాటకుండా వివాహాలు చేసుకుంటున్నారు. అందువల్లనే జనాభా పెరుగుదలలో కొంతమేరకు బ్యాలెన్సి? ఉంటోంది. ఈ స్థితిలో జనాభా నియంత్రణకు ప్రత్యేక చట్టాలు చేయాల్సిన అవసరం ఉండదు. ఇద్దరికి మించి పిల్లలను కనేందుకు దంపతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఒక్కరితోనే సరిపెట్టుకునేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఇటువంటి చట్టాల వల్ల సత్ఫలితాల కంటే చెడు పరిణామాలే ఎక్కువ ఉంటాయని సామాజిక శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇటువంటి బలవంతపు నియంత్రణకు ప్రయత్నించి చైనాకు ఇప్పుడు కనువిప్పు కలిగింది. భవిష్యత్తులో తమ జనాభా కుదించుకుపోతోందని చైనా భయపడుతోంది. ఎక్కువ మంది పిల్లలను కనమంటూ పౌరులను అభ్యర్థిస్తోంది. మనదేశంలో కూడా రానున్న 20 సంవత్సరాల కాలంలో జనాభా వృద్ధి రేటు దారుణంగా పడిపోవచ్చని అంచనా. అటువంటి స్థితిలో ఎన్నికల తరుణంలో కుటుంబ నియంత్రణ చట్టం అనేది సామాజిక వర్గాల వారీ ఓటరు విభజనకు ఉద్దేశించిందనే భావన పెరుగుతోంది. హైదరాబాద్ కేంద్రంగా రాజకీయాలు చేసే ఎం.ఐ.ఎం అధినేత ఓవైసీకి బీజేపీ చక్కని బాటలు వేస్తోంది. దేశవ్యాప్తంగా పార్టీని విస్తరించాలనేది ఓవైసీ ఆలోచన. బీహార్ లో మినహా ఇంతవరకూ ఎక్కడా పట్టు దొరకలేదు. రానున్న యూపీ అసెంబ్లీ ఎన్నికలలో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నారు. కానీ సమాజ్ వాదీ పార్టీ ముస్లిం ఓట్లను టార్గెట్ చేసుకుంటూ ఇప్పటికే స్థిరపడింది. అయినా కుటుంబ నియంత్రణ చట్టాలవంటి వాటి పట్ల గట్టిగా పోరాటం చేయగల స్థితిలో లేదు. హిందూ ఓట్లు దూరమవుతాయనే భయం ఆ పార్టీని వెన్నాడుతోంది. ఈ దశలో దీనిపై గట్టిగా స్పందించడం ద్వారా మైనారిటీ వర్గాలను ఆకట్టుకోవచ్చని ఓవైసీ చూస్తున్నారు. ముస్లిం ఓట్లు సమాజ్ వాదీకి వెళ్లకుండా కొంతమేరకైనా ఎం.ఐ.ఎం ఒడిసి పట్టగలిగితే ఆమేరకు బీజేపీకి లాభం చేకూరుతుంది. ఎం.ఐ.ఎం. యూపీలో కొంత స్థిరపడితే కమలం పార్టీ దానిని బూచిగా చూపుతూ శాశ్వతంగా రాజకీయ ప్రయోజనాలు పొందేందుకు వీలుంటుంది. అందుకే భవిష్యత్ అవసరాలు, వాస్తవికత వంటివాటిని పక్కన పెట్టి తక్షణ రాజకీయం కోసం బీజేపీ తెగిస్తున్నట్లు కనిపిస్తోంది. యూపీలో నిన్నామొన్నటివరకూ ఎన్నికల అంశంగా ఉన్న రామమందిర నిర్మాణ సమస్య తీరిపోవడంతో కొత్త అవసరాలు పుట్టుకొచ్చాయి. అందులో భాగమే ఇటువంటి ఆపద్ధర్మ చట్టాలు అని చెప్పక తప్పదు.

# పోలవరం ముందుకు...వెనక్కు..!



ఏలూరు, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: పోలవరం బహుళార్ధ సాధక ప్రాజెక్ట్. దీన్ని టచ్ చేస్తే ఏమి జరుగుతుందో తెలిసే ఏ పాలకులు కబుర్లే తప్ప కార్యాచరణలోకి దిగేవారు కాదు. లక్షమందికి పైగా నిర్వాసితులు కావడం సుమారు 300 లలోపు గ్రామాలు నీట మునిగిపోవడం, వేల హెక్టార్లలో అడవి కనుమరుగు కావడం ఇలా అనేక నష్టాలు, కష్టాలు ఈ బృహుత్తర ప్రాజెక్ట్ ను పట్టాలు ఎక్కించకపోవడానికి ప్రధాన కారణం. దీనికి తోడు వేలకోట్ల రూపాయల నిధుల సమీకరణ అంత ఈజీ కాదు. పోనీ ఇవన్నీ పూర్తి అయితే పర్యావరణ అనుమతులతో పాటు అనేకరకాల పర్మిషన్స్ అంత సులువు కాదు. ఇన్ని సమస్యలు ఉన్నా దివంగత రాజశేఖర రెడ్డి ధైర్యమే ఆయుధంగా పోలవరానికి ముందడుగు వేసి చరిత్రలో నిలిచారు 2005 లో. ప్రాజెక్ట్ కి అవసరమైన అనుమతులు ఏమి లేకపోయినా ముందుగా కాల్వలు తవ్వించే పని మొదలు పెట్టి కేంద్రం లో యుపిఎ అధికారంలో ఉండటంతో ఒక్కో అనుమతి సాధిస్తా సాగిపోయారు. వేలమంది నిరాశ్రయులను చేసే పోలవరం ప్రాజెక్ట్ కి దేశంలోనే ఎక్కడా లేనివిధంగా పునరావాస ప్యాకేజీ ని రూపొందించారు వైఎస్ఆర్. పటిష్టమైన ఇంటి నిర్మాణం భూమిని కోల్పోయే వారికి భూమి, నష్టపరిహారం ఇలా అన్ని రకాల వారిని ఆదుకునే ప్యాకేజ్ ప్రకటించి సాక్షాత్తు నాడు మేధాపాట్కర్ వంటి ఉద్యమ కారిణి ప్రశంసలు అందుకున్నారు డాక్టర్ వైఎస్ఆర్. ఇలాంటి ప్యాకేజ్ ప్రభుత్వాలు నిర్వాసితులకు ఇస్తే తనలాంటి వారు పోరాటాలు చేయాలిసిన అవసరవే లేదని నాడు మేధాపాట్కర్ వ్యాఖ్యానించారంటే వైఎస్ విజన్ పేదలపట్ల ఎలా ఉండదన్నది చెప్పనవసరం లేదు. వైఎస్ ఉన్నంతకాలం పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల్లో ఎలాంటి ఆందోళన లేకుండా పోయింది. మాటిస్తే ఆయన తప్పే రకం కాకపోవడంతో వారు ప్రశాంతంగానే ఉన్నారు.పోలవరం ప్రాజెక్ట్ మొదలు పెట్టి దశాబ్దంన్నర కు పైగానే గడుస్తుంది. ప్రాజెక్ట్ కు అనుమతులు, నిధులు ఇతర సమస్యలు ఎలా ఉన్నా నిర్వాసితుల కు సంబంధించి కాలనీల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన అంశంలో వైఎస్ మరణం తరువాత ఏ ముఖ్యమంత్రి సీరియస్ గా తీసుకోలేదు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులుగా ఉన్న రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, విభజన జరిగాక చంద్రబాబు నాయుడు పనిచేశారు. వీరంతా రాజకీయాలకే సమయాన్ని వెచ్చించారు తప్ప పోలవరం ప్రాజెక్ట్ ఏదో ఒక రోజు పూర్తి అవుతుందని దీనికోసం తమ జీవితాలను ఫణంగా పెట్టిన గిరిజనులు, ఇతర రైతాంగం కోసం చిన్న ఆలోచన కూడా చేయలేదు.విభజన కు ముందు పోలవరం ప్రాజెక్ట్ కు యుపిఎ ప్రభుత్వం జాతీయ హోదా ప్రకటించింది . దాని చట్టంలో చేర్చడంతో ఇక అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎపి వాసులు సంబరపడ్డారు. ఇది కూడా ఆవిరైపోయింది ఆ తరువాత. దాదాపు మూడేళ్లపాటు చంద్రబాబు సర్కార్ పోలవరం పనులు ప్రారంభమే చేయలేదు. నిర్మాణం తాము చేపట్టేందుకు ఎన్డీయే ప్రభుత్వంపై లాబీయింగ్ చేయడానికే సమయాన్ని వెచ్చించింది. కాలువలకు భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం అంశంలో టిడిపి పై అనేక ఆరోపణలు చుట్టుముట్టాయి. పోలవరం ప్రాజెక్ట్ 70 శాతం పనులు పూర్తి చేశామని పదేపదే చెప్పుకునే తెలుగుదేశం పార్టీ కూడా అంతశాతం నిర్వాసితుల సమస్యకు పరిష్కారం చూపి ఉంటె ఈపాటికి సముద్రంలో వృధాగా పోతున్న నీరును నిలిపేందుకు అవకాశం ఉండేది.కానీ ఇప్పుడు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి దాదాపుగా అయినా నీరు నిలపడానికి ఛాన్స్ లేకుండా పోయింది. నిర్వాసితుల సమస్యలు పరిష్కారం కాకుండా నీటిని నిల్వ చేయడానికి ఏ చట్టం అంగీకరించే పరిస్థితి లేదు. దాంతో అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శనిలా పోలవరం ప్రాజెక్ట్ మారే అవకాశం ఉంది. మరోపక్క వరదలు సీజన్ కావడంతో గిరిజనం బతుకు గోదావరి గా మారింది. వారు తట్టాబుట్టా పట్టుకుని పిల్లా జెల్లలతో లబోదిబోమని ఘోషిస్తూ కొండలు గుట్టలు ఎక్కాల్సి వస్తుంది. ఈ పాపం ఎవరిదీ ? అంటే గత పాలకులు ఒకరిపై ఒకరు చేతులు చూపుకునే పరిస్థితే ఉంది. అయితే దీనిలో తిలాపాపం తలాపిడికెడు అనే చెప్పాలి. ఇప్పటికైనా ఎపి సిఎం వైఎస్ జగన్ పోలవరం నిర్వాసితుల కు అండగా నిలిచేందుకు ముందుకు రావడంతో ఇది ఆచరణలో అమలైతే వారికి ఇప్పటికైనా న్యాయం జరుగుతుందని ఆశించాలి.

# రఘురామ వాయిస్.. అలా మారిందే



న్యూఢిల్లీ, ఆగష్టు 05, ప్రజాపాలన ప్రతినిధి: రఘురామ కృష్ణరాజు గెలిచింది వైసీపీ టికెట్ పై ఎంపిగా. అయితే ఇప్పుడు ఆయన వాయిస్ ఆఫ్ టీడీపీ గా పూర్తిగా మారిపోయినట్లే కనిపిస్తుంది. రఘురామ కృష్ణరాజు ? చంద్రబాబు ? లోకేష్ నడుమ నడిచిన వ్యవహారం సిబిసిఐడి బట్టబయలు చేశాక నరసాపురం ఎంపి రఘురామ కృష్ణరాజు టీడీపీ అధినేత చంద్రబాబు ఏమైతే స్టేట్మెంట్స్ ఇస్తున్నారో మక్కి కి మక్కి అవే వ్యాఖ్యలు చేస్తుండటం గమనార్హం.తాజాగా దేవినేని ఉమ అరెస్ట్ వ్యవహారంలో చంద్రబాబు చేసిన విమర్శలు, ఆరోపణలు రఘురామ కృష్ణరాజు చేసిన విమర్శలు, ఆరోపణలు ఒకేలా ఉండటం గమనిస్తే ఈ క్లారిటీ వచ్చేయకమానదు. దేవినేని ఉమకు ప్రాణహాని ఉందని, వెంటనే ఆయనకు రక్షణ కల్పించాలని రఘురామ కృష్ణరాజు డిమాండ్ చేశారు. అంతేకాకుండా అయితే వీటిని ప్రజలు పరిశీలిస్తారు అన్న విషయం మాత్రం ఇరువురు విస్మరించడం విశేషం.రఘురామ కృష్ణరాజు పై చర్యలు కనీసం పార్టీ పరంగా తీసుకోవడానికి ఇంకా మీనమేషాలు వైసీపీ లెక్కించడాన్ని సొంత నేతలు సైతం తప్పుపడుతున్నారు. దీనివల్ల పార్టీ క్యాడర్ కి తప్పుడు సంకేతాలు వెళతాయని వైసీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. పదవుల్లో ఉండేవారు ముఖ్యంగా ఎంపీలు లు వంటి కీలక పదవుల్లో ఉండే వారు పార్టీ లో ఉంటూ విమర్శలు చేసినా అధిష్టానం ఏమీ చేయలేదన్న సందేశం కిందస్థాయికి చేరడం వల్ల అంతర్గత క్రమశిక్షణ గతి తప్పుతుందన్నది వైసిపి లో టాక్ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు సొంత ఎమ్మెల్యేలు, ఎంపీలు గోడదూకినా అధికారంలో లేనందువల్ల ఏమి చేయలేకపోయామని ఇప్పుడు పవర్ లో ఉన్నా ఏమి చేయలేకపోతున్నామన్న ఆవేదన క్యాడర్ లో నెలకొంది. ఇప్పటికి ఇప్పుడు దీనిపై ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు మరిన్ని వస్తాయన్నది ఫ్యాన్ పార్టీ లో అంతర్మధనం. మరి రఘురామ కృష్ణరాజు వ్యవహారానికి జగన్ ఎప్పటికి చెక్ పెడతారో వేచి చూడాలి



## నాలుగు సినిమాలను ఓటీటీకి అమ్మేసిన స్టార్ హీరో..!




కరోనా నేపథ్యంలో థియేటర్లు మూతబడటంతో నిర్మాతలకు ఓటీటీ వేదికలు ప్రత్యామ్నాయంగా మారాయి. పెద్ద సినిమాలు థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నా.. చిన్న మీడియం బడ్జెట్ చిత్రాలను డిజిటల్ రిలీజ్ చేస్తున్నారు. అయితే ఓటీటీ విడుదలకు ముందడుగు వేసిన ఫస్ట్ హీరో సూర్య అనే చెప్పాలి. కోవిడ్ ఫస్ట్ వేవ్ సమయంలోనే థియేటర్స్ లో సినిమాని రిలీజ్ చేసే పరిస్థితి లేకపోవడంతో తాను నిర్మించిన 'పొన్మగల్ వంధాల్' చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి పెట్టారు. సూర్య పై ఆ సమయంలో థియేటర్ల యాజమాన్యాలు - డిస్ట్రిబ్యూటర్స్ - ఎగ్జిబిటర్స్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై సూర్య నిర్మించే సినిమాలను థియేటర్ లలో విడుదల చేయబోమని తీర్మానం చేశారు. అయితే ఆ తర్వాత కోవిడ్ విజృంభణతో అందరికీ ఓటీటీ దిక్కు అవడంతో సైలెంట్ అయ్యారు. ఇదే క్రమంలో సూర్య నటిస్తూ నిర్మించిన 'ఆకాశం నీ హద్దురా' చిత్రాన్ని కూడా అమెజాన్ ప్రైమ్ లో రిలీజ్ చేశారు. ఈ విధంగా డైరెక్ట్ ఓటీటీ విధానంలో సినిమాని విడుదల చేసిన ఫస్ట్ స్టార్ హీరోగా సూర్య నిలిచాడు. కరోనా సెకండ్ వేవ్ తర్వాత తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లు తెరుచుకుంటున్నాయి. కొన్ని చిన్న సినిమాలు విడుదల అవుతున్నా.. ప్రేక్షకుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని తెలుస్తోంది. ఇక తమిళనాడులో మాత్రం ఇప్పటికిప్పుడు థియేటర్లు ఓపెన్ అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ ఓపెన్ చేసినా సినిమాలు చూడటానికి థియేటర్లకు జనం వస్తారో లేదో అనే సందేహాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సూర్య తాను నిర్మిస్తున్న నాలుగు సినిమాలు ఓటీటీలో రిలీజ్ చేయడానికి నిర్ణయించుకున్నారు. ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై సూర్య స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న "జై భీమ్" సినిమాతో పాటుగా 'రామే ఆండాలుమ్ రావనే ఆండాలుమ్' 'ఉదంపిరప్పే' 'ఓ మై డాగ్' చిత్రాలను ఓటీటీలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ నాలుగు చిత్రాలు కూడా అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానున్నాయి. టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో సూర్య హీరోగా నటించిన 'జై భీమ్' చిత్రాన్ని నవంబర్ లో రిలీజ్ చేస్తున్నారు. శశి కుమార్ - జ్యోతిక ప్రధాన పాత్రలతో రూపొందిన చిత్రం "ఉదంపిరప్పే". శరవణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అక్టోబర్ లో తెలుగు తమిళ భాషల్లో స్ట్రీమింగ్ పెట్టనున్నారు. అరుణ్ కుమార్ లీడ్ రోల్ లో శారోవ్ షణ్ముగం రూపొందించిన 'ఓ మై డాగ్' చిత్రాన్ని డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. అలానే జ్యోతిక - సూర్య నిర్మించిన 'రామే ఆండాలుమ్ రావనే ఆండాలుమ్' మూవీని సెప్టెంబర్ లో రిలీజ్ చేయనున్నారు


## బాలయ్య సినిమాకు మళ్లీ మళ్లీ అదే సమస్య



తెలుగు ఇండస్ట్రీలో బాలకృష్ణ సీనియర్ హీరో. ఇప్పటికీ కుర్ర హీరోలతో పోటీ పడి సినిమాలను రిలీజ్ చేస్తుంటారు. ప్రస్తుతం బాలయ్య బాబు బోయపాటి శ్రీనుతో కలిసి చేస్తున్న అఖండ మూవీకి హీరోయిన్ ను వెతికేందుకు చిత్ర యూనిట్ పెద్ద యాగమే చేసిందని చెప్పొచ్చు. చివరికి పెద్దగా క్రేజ్ లేని ప్రగ్యా జైస్వాల్ బాలయ్యతో సినిమా చేసేందుకు అంగీకరించింది. బాలయ్య లాంటి సీనియర్ హీరోతో స్క్రీన్ ను షేర్ చేసుకుంటే మరలా యంగ్ హీరోల సరసన నటించేందుకు ఇబ్బంది అవుతుందనే కారణంతో ఈయన పక్కన సినిమాల్లో నటించేందుకు ముద్దుగుమ్మలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు అంటూ కామెంట్స్ వినిపిస్తున్నాయి. అసలు కారణం అదే అయినా కానీ బ్యూటీలంతా దర్శకుల మనసు నొప్పించకూడదని ఏవో కారణాలు చెప్పి సినిమాలను మెల్లగా రిజెక్ట్ చేస్తున్నారు. ప్రస్తుతం బాలయ్య చేస్తున్న అఖండ సినిమా కంప్లీట్ అయిన తరువాత మరో హిట్ దర్శకుడు గోపీచంద్ మలినేనితో కలిసి ఓ సినిమా చేసేందుకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు . ఇందుకు సంబంధించిన కథను కూడా గోపీచంద్ మలినేని ఫైనల్ చేశాడని టాక్. ఇందులో హీరోయిన్ గా నటించమని విశ్వ నటుడు కమల్ హాసన్ కూతురు శృతి హాసన్ ను దర్శకుడు సంప్రదించగా ఆమె సున్నితంగా నో చెప్పినట్లు సమాచారం. మరో విషయమేంటంటే గోపీచంద్ మలినేని కి సినిమాలో శృతి హాసన్ తప్పకుండా ఉండాలని సెంటిమెంట్. దానితోనే ఆయన తన నెక్స్ట్ మూవీలో బాలయ్య సరసన నటించమని అడగ్గా అందుకు శృతి నో చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నో అయితే చెప్పింది కానీ అందుకు చెప్పిన కారణం చూస్తేనే వామ్మో అని అనిపిస్తుంది. ఈ ముద్దు గుమ్మ ప్రస్తుతం యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ తో సలార్ అనే పాన్ ఇండియా మూవీ చేస్తోంది. అందువల్ డేట్లు అడ్జెస్ట్ చేయలేనని చెప్పి చాక చక్యంగా తప్పించుకుందట. ఏ పేరు చెప్పినా బాలయ్య బాబుతో స్టార్ హీరోయిన్లు క్రేజ్ ఉన్న హీరోయిన్లు నటించేందుకు పెద్దగా ఆసక్తి చూపించరని మళ్లీ నిరూపితం అయ్యిందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. కేవలం నయనతార వంటి స్టార్ డమ్ ఉన్న సీనియర్ హీరోయిన్లు మాత్రమే బాలయ్య బాబుతో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు అంగీకరిస్తారు. కానీ నయనతార స్టార్ డమ్ వల్ల ఆమె ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. అందువల్లే దర్శక నిర్మాతలు బాలయ్య బాబుతో నటించమని శృతి హాసన్ ను సంప్రదించగా ఆమె నో చెప్పింది. కానీ చిత్ర దర్శకుడు గోపీచంద్ మలినేనితో ఉన్న స్నేహం కారణంగా ఈ మూవీలో ప్రత్యేక అతిథి పాత్రలో కనిపించేందుకు మాత్రం అంగీకరించిందట. సో... తదుపరి బాలయ్య బాబు సినిమాలో అందాల బొమ్మ శృతి హాసన్ గెస్ట్ రోల్ లో కనిపించడం ఖాయమయి పోయిందని ఆమె అభిమానులు సంబరపడిపోతున్నారు.

## ఈసారి ధనుష్ వంతు..

## కారు ట్యాక్స్ తగ్గించాలన్న హీరో.. కోర్టు తీవ్ర వ్యాఖ్యలు!



కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ తన రోల్స్ రాయిస్ కారుకు సంబంధించి ఎంట్రీ ట్యాక్స్ చెల్లించలేదనే విషయం ఎంత హాట్ టాపిక్ గా మారిందో తెలిసిందే. విజయ్ పై మద్రాసు హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి కూడా తెలిసిందే. ఆయన చర్య రాజద్రోహమేనని కూడా వ్యాఖ్యానించింది. అంతేకాదు.. విజయ్ ను మందలిస్తూ లక్ష రూపాయల జరిమానా కూడా విధించింది. ఈ విషయం కోలీవుడ్ వర్గాలతోపాటు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. అయితే.. తాజాగా మరో హీరో ధనుష్ కూడా ఇదేవిధంగా పన్నుమినహాయింపు కోరుతూ కోర్టును ఆశ్రయించడం మరింత హాట్ టాపిక్ అయ్యింది. ఒక హీరోను ఇప్పటికే కోర్టు నిందించగా.. మరో హీరో ఇదే విషయమై కోర్టు మెట్లెక్కడం గమనార్హం! ధనుష్ కూడా రోల్స్ రాయిస్ కారును కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి పన్ను మినహాయింపు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సామాన్యుడు సబ్బు కొనుగోలు చేసినా ప్రభుత్వానికి పన్ను కడుతున్నాడు. మరి కోట్లు సంపాదించే సినీ నటుడు ఎందుకు ట్యాక్స్ పే చేయడు? అని ప్రశ్నించింది. అంతేకాకుండా.. ఎంతటి ఖరీదైన కారు కొనుగోలు చేసినా.. రోడ్డు మీదనే నడపుతారని ఆకాశంలో కాదు అని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. అంతేకాకుండా.. లాయర్లపైనా ఆగ్రహం వ్యక్తంచేశారు జడ్జి. ఇటువంటి పిటిషన్ వేయాలని క్లయింట్ అడిగినప్పుడు.. ట్యాక్స్ ఎందుకు చెల్లించాల్సిన అవసరం ఉందో వివరించాల్సిన బాధ్యత న్యాయవాదులకు లేదా? అని ప్రశ్నించారు. హీరో విజయ్ కేసులోనూ జడ్జి ఇదేవిధమైన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 2012లో లండన్ నుంచి కారు కొనుగోలు చేసిన విజయ్.. దానికి ఎంట్రీ ట్యాక్స్ చెల్లించడానికి నిరాకరించడంతో.. విషయం కోర్టు వరకు వెళ్లింది. దీంతో.. న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. విజయ్ తీరు రాజద్రోహమేనని వ్యాఖ్యానించింది. సినిమా నటులు రీల్ హీరోలుగా కాకుండా.. రియల్ హీరోలుగా ఉండాలని హితవు పలికింది. అయితే.. ఈ విషయంలో అందరూ ఒకవైపే తెలుసుకున్నారని అసలు విషయం వేరే ఉందని విజయ్ లాయర్ కుమారసన్ ఆ మధ్యనే వివరణ ఇచ్చారు. తమ వాదన ఏంటీ? జరుగుతున్న ప్రచారం ఏంటీ అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. అసలు.. తాము దాఖలు చేసిన కేసు ఏంటన్నది కూడా చెప్పారు. దీనికన్నా ముందు.. ఇలాంటి ఓ కేసును కూడా వివరించారు. 199లో విలియమ్ ఫెర్నాడెజ్ అనే వ్యక్తి కేరళ హైకోర్టులో ఎంట్రీ ట్యాక్స్ విషయమై కేసు పెట్టారట. ఈ పిటిషన్లో విలియమ్ వాదన ఏమంటే.. "మేము వాహనాన్ని దిగుమతి చేసుకున్నప్పుడు భారీగా దిగుమతి సుంకం చెల్లించాం. మళ్లీ ఎంట్రీ ట్యాక్స్ ఏంటీ? ఇది న్యాయం కాదు" అని కేరళ హైకోర్టులో వాదించారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం.. కస్టమ్స్ ట్యాక్స్ చెల్లించిన తర్వాత ఎంట్రీ ట్యాక్స్ వర్తించదని తీర్పు చెప్పిందట. విజయ్ కేసు కూడా అలాంటిదేనని ఆయన దిగుమతి సుంకం మొత్తం చెల్లించారని చెప్పారు. అయినాకానీ.. ఎంట్రీ ట్యాక్స్ చెల్లించాలని కోరడంపైనే వివాదం నెలకొందని తెలిపారు. దీంతో.. 2012లో ఆ కారు కొనుగోలు చేసిన సమయంలోనే షరతులతో కూడిన మధ్యంతర ఉత్తర్వులను కోర్టు జారీచేసిందని దీని ప్రకారం.. 20శాతం ఎంట్రీ ట్యాక్స్ చెల్లించి వాహనాన్ని రిజిస్టర్ చేసుకోవచ్చని కోర్టు తెలిపిందన్నారు. దీంతో.. విజయ్ ఆ మొత్తాన్ని చెల్లించిన తర్వాతనే రిజిస్టర్ చేసుకొని కారును వినియోగించారని కూడా తెలిపారు. ఈ విషయం పూర్తిగా తెలియని వారు విజయ్ పై విమర్శలు చేస్తున్నారని ఇది సరికాదని అన్నారు. కాగా.. కోర్టు ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ ముందు కూడా సవాల్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ధనుష్ ఇష్యూతో మరోసారి.. ఈ కార్ల ట్యాక్స్ అంశం తెరపైకి వచ్చింది. మరి ధనుష్ ఈ తీర్పుపై ఎలా స్పందిస్తారో చూడాలి.

## రుద్రమ దేవి తరువాత మళ్ళీ అలాంటి పాత్రలో బన్నీ!



పుష్ప చిత్రంతో బిజీగా ఉన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఒక క్యామియో లో మెరవబోతున్నాడా అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. తమిళ చిత్రం ఓ మై కడవుల్ సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ చిత్రాన్ని తెలుగులో విశ్వక్ సేన్ తో రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం ఒక క్యామియో పాత్ర కోసం అల్లు అర్జున్ ని సంప్రదించే యోచనలో ఉన్నారట దర్శక నిర్మాతలు. అన్నీ కుదిరి అల్లు అర్జున్ గనక ఒప్పుకుంటే ఈ చిత్రానికి మంచి బజ్ క్రియేట్ అవుతుంది. చూడాలి మరి బన్నీ ఎం చేస్తాడో. ఒరిజినల్ చిత్రం లో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ క్యామియో కనిపించారు. ఇంతకు ముందు బన్నీ జేజమ్మ అనుష్క నటించిన రుద్రమ దేవి చిత్రంలో గోన గన్నారెడ్డి పాత్రలో ఎక్కువ నడివి ఉండే క్యామియో లో కనిపించారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే | జై భీమ్ | జై బహుజన | జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com